


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి : 12 సంచిక : 191 గురువారం 30-08-2025 పేజీలు : 8 వెల :3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


## లంభోదరుని నిమజ్జన కార్యక్రమంలో డాక్టర్ సుధీర్ భార్గవరెడ్డి



సత్తెనపల్లి,ఆగస్ట్ 29(లక్ష్యం న్యూస్): లంబోదరుని నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల... సత్తెనపల్లి రూరల్ మండలం గుడిపూడి గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి వద్ద ఏర్పాటుచేసిన పందిరి లోని వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో ఉన్న పలు వినాయకుని మండపాలలో పూజా కార్యక్రమాలలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, గ్రామ, వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## లంభోదరుని నిమజ్జన కార్యక్రమంలో డాక్టర్ సుధీర్ భార్గవరెడ్డి




తెనాలి ఆగస్ట్29(లక్ష్యం న్యూస్)భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడాదినోత్సవాన్ని స్థానిక బోస్రోడ్డులోని నెహ్రూనికేతన్ పాఠశాలలో శుక్రవారం ఉదయం ఘనంగా జరిపారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ వి దాసరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గీతాకాంత్ ధ్యానంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మురళీకాంత్ మాట్లాడుతూ భారత హాకీ జట్టుకు 1928, 1932, 1936 ఒలింపిక్స్లో బంగారు పతకాలు సాధించడంలో మేజర్ ధ్యాన్చంద్ కీలక పాత్ర పోషించారని ఆకారణంగా ఆయనను "హాకీ విజార్డ్" అని పిలుస్తారు అన్నారు. గొప్ప క్రీడాకారుడుగా పేరు తెచ్చుకున్న ధ్యాన్చంద్ గౌరవ సూచకంగా భారతీయ క్రీడాకారులు ప్రతి సంవత్సరం అతని జయంతి రోజైన ఆగస్టు 29 న జాతీయ క్రీడా దినోత్సవాన్ని వేడుకగా జరుపుకుంటున్నట్లు మురళీకాంత్ తెలిపారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గీతాకాంత్ మాట్లాడుతూ మేజర్ ధ్యానంద్ స్మారకార్థం జాతీయ క్రీడా దినోత్సవం 2012లో అధికారికంగా ప్రారంభమైందని, యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి, ధ్యాన్చంద్ గొప్పతనాన్ని గుర్తుచేయడానికి జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుతున్నట్టు గీతాకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలబాలికలు, ఉపాధ్యాయులు పాల్గొని మేజర్ ధ్యాన్చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి గారు.

వినుకొండ ఆగష్టు 29(లక్ష్యం న్యూస్) :

సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు గారు అన్నారు. శుక్రవారం పట్టణంలోని చీఫ్ విప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నియోజకవర్గంలోని 73 మంది లబ్ధిదారులకు రూ. 38,43,500 చెక్కులను జీవి గారు చేతుల మీదుగా అందజేశారు. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఆపద సమయంలో అత్యవసరంగా అప్పుచేసి వైద్యం చేయించుకున్న పేదలకు సీఎం సహాయ నిది కొండంత అండగా నిలుస్తుంది అన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 832 మంది లబ్ధిదారులకు రూ. 5,79,49,978 చెక్కులను అందజేసి ఆదుకోవడం జరిగిందన్నారు.

## విశాఖ బీచ్ లో డబుల్ డెక్కర్ బస్సులు




మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ

మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ ఎంపిక కావడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని సీఎం తెలిపారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై వంటి మెట్రో నగరాలతో పోటీ పడుతూ విశాఖ మహిళలకు సురక్షిత చిరునామాగా మారిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు.

కొల్లిపర ఆగస్టు29(లక్ష్యం న్యూస్) మండలంలోని కుంచవరం గ్రామంలో వారాహి అమ్మవారి దేవాలయంలో గురువారం ఋషి పంచమి సందర్భంగా అమ్మవారికి పూజ్యశ్రీ ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామి) ఆధ్వర్యంలో వేద పండితులు నవ పండ్ల రసాలతో అమ్మవారికి అభిషేకాలు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజ్ఞానంద్ సరస్వతి ఋషి పంచమి విశిష్టతను భక్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు తన్నీరు శ్రీనివాసరావు దంపతులు, శ్రీ వెంకటేశ్వర యోగ కన్వీనర్ ముద్దా భక్తుని రమణయ్య, పసుపులేటి మాణిక్యరావు, సావిత్రి, నరసింహారావు, గోవర్ధన, ప్రసాద్ రావు అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ఋషి పంచమి సందర్భంగా వారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు






బాపట్ల కలెక్టర్ జె. వెంకటమురళి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 26, 27, 28 తేదీల్లో సూర్యలంక బీచ్లో బీచ్ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బీచ్ క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనలు, సంగీత-నృత్య వినోదం, ఫుడ్ ఫెస్టివల్ వంటి ప్రత్యేక కార్యక్రమాలు సందర్శకులను అలరించనున్నాయి. పాఠశాల విద్యార్థుల పోటీలు, లేజర్ షోలు, గాలిపటాల ఎగరవేత, సెల్ఫీ పాయింట్లు కూడా ఏర్పాటు చేయబడతాయి. తెలుగు సాంప్రదాయ వంటకాలు, చేనేత, మత్స్యకార ప్రదర్శనలు కూడా ఉండనున్నాయి. ఈ వేడుకలకు వేలాది మంది పర్యాటకులు రానున్నారని, ముఖ్యమంత్రి కూడా హాజరై పలు శంకుస్థాపనలు చేయనున్నారని కలెక్టర్ తెలిపారు. సూర్యలంక బీచ్ను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం లక్ష్యమని ఆయన అన్నారు.

## LATEST ARTICLE



### తెలుగు భాషా వికాసంలో యువత పాత్ర కీలకం

గుంటూరు ఆగస్టు 29 :

స్థానిక తెల్లాకుల జాలయ్య పోలిశెట్టి సోమసుందరం కళాశాల తెలుగు విభాగం వారి ఆధ్వర్యంలో ఈరోజు గిడుగు వెంకట రామ్మూర్తి గారి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ కవితా రచయిత్రి డాక్టర్ మైలవరపు లలిత కుమారి గారు ముఖ్య వక్త గా విచ్చేశారు కార్యక్రమం లో వీరు మాట్లాడుతూ ప్రాచీన కవులనుండి ఆధునిక కవుల వరకు తెలుగు భాషవికాసంలో ప్రముఖ కృషి చేశారని.పొరుగు దేశాల కవులు మెచ్చుకున్న చక్కని భాష మన తెలుగని, అందలం ఎక్కిన భాషను సామాన్యుని కి చేరవేసిన వ్యక్తి, వ్యవహారిక భాషా ఉద్యమరూప శిల్పి గిడుగు వెంకట రామ్మూర్తి గారని చెప్పారు. తెలుగు భాషలో వున్న నుడికారాలు, మమ కారాలు మరే భాషలో లేవని,మాతృ భాషా చరిత్రను, వైభావాన్ని గూర్చి వివరించారు.ఈరోజులలో ఉద్యోగాలకోసం పర భాషను చదువుకోవడం ఎటువంటి పొరపాటు లేదని, ఐతే మాతృభాషని మరచిపోవడం చాలా పొరపాటని చెప్పారు. ఈరోజు లలో సాంకేతిక సహాయం తో భాష ను అభివృద్ధి చేసే బాధ్యత యువత పైన ఉందని పేర్కొన్నారు.తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులకు నిర్వహించిన కవితల పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ శ్రీ. ఏ భానుమురళి, తెలుగు శాఖాదిపతి డాక్టర్ జె వి సుధీర్ కుమార్, ఇంటర్ కళాశాల ఇంచార్జ్ జి సురేష్ కుమార్, బోటనీ అధ్యాపకులు శ్రీమతి చంద్రిక గారు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. చక్కని కార్యక్రమం ఏర్పాటు చేసిన తెలుగు విభాగం వారిని కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ శ్రీ కె వి బ్రహ్మం గారు అభినందనలు తెలియచేశారు.



విశాఖపట్నం, ఆగస్టు 29 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) : విశాఖ లో పర్యాటకానికి మరింత ఆకర్షణ జోడిస్తూ డబుల్ డెక్కర్ బస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విశాఖ బీచ్ రోడ్డులో హాప్ ఆన్ - హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ పర్యాటక బస్సులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ జెండా ఊపి ప్రారంభించారు. ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో తిరగనున్న ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో స్వయంగా ప్రజా ప్రతినిధులతో కలిసి సీఎం కొంత దూరం ప్రయాణించారు. బస్సు నుంచే బీచ్ లో ఉన్న పర్యాటకులకు అభివాదం చేశారు. పర్యాటకులకు కొత్త అనుభవం కలిగేలా ఈ బస్సులో ప్రయాణం ఉంటుందని సీఎం అన్నారు. ప్రత్యేకంగా పర్యాటకుల కోసం అందుబాటులోకి వచ్చిన ఈ బస్సులు 24 గంటల పాటు ఒకే టికెట్తో ప్రయాణించే సౌకర్యం కల్పించనున్నాయి. టికెట్ ఛార్జీ రూ.500గా నిర్ణయించగా, అందులో సగం మొత్తాన్ని ప్రభుత్వం భరించనుంది. కేవలం రూ.250కే 24 గంటల పాటు హాప్ ఆన్ - హాప్ ఆఫ్ బస్సులో పర్యాటకులు ప్రయాణం చేయవచ్చని సీఎం చంద్రబాబు ప్రకటించారు. పౌరులు, పర్యాటకులు పర్యావరణ హితంగా ప్రవర్తించాలని, తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. విశాఖ బీచ్లను ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు పౌరులంతా సహకరించాలని కోరారు. మరోవైపు గత పాలకులు విశాఖను రాజధాని చేస్తామని చెప్పినా, వారి అవసరం లేదని ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. రోడ్లపై గుంతలు పెట్టిన పాలకులు వాటిలోనే కొట్టుకుపోయారని విమర్శించారు. ప్రస్తుతం విశాఖ ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్గా ఎదగబోతోందని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విశాఖలో డేటా సెంటర్, సీ కేబుల్ ఏర్పాటు కాబోతున్నాయని, ఈ కేబుల్ ద్వారా విశాఖ ప్రపంచంతో అనుసంధానం అవుతుందని తెలిపారు. దీని ద్వారా విశాఖ భారత్కే టెక్నాలజీ హబ్గా ఎదుగుతుందని అన్నారు.



### గుంటూరు నగరంలో ఈ నెల 31, సెప్టెంబర్ 1,2 తేదీల్లో త్రాగునీటి సరఫరాలో అంతరాయం

నగర పాలక సంస్థ, గుంటూరు

ఆగస్టు 29 :

గుంటూరు నగరంలో ఈ నెల 31, సెప్టెంబర్ 1,2 తేదీల్లో త్రాగునీటి సరఫరాలో అంతరాయం .. కమిషనర్ పులి శ్రీనివాసులు

ఈ నెల 31వ తేదీన ఉదయం సరఫరా అనంతరం నెహ్రూ నగర్ రిజర్వాయర్ నుండి హెచ్ఎల్ఆర్ రిజర్వాయర్ త్రాగునీటి సరఫరా జరిగే 900 ఎంఎం డయా పైప్ లైన్ కు నెహ్రూ నగర్ పంప్ హౌస్, సంజీవయ్య నగర్ రైల్వే గేటు వద్ద ఇంటర్ కనెక్షన్ చేయాడానికి జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు సిద్ధం చేశారని, ఏఈల వారీగా త్రాగునీటి సరఫరా చేసేలా వాటర్ ట్యాంకర్లు సిద్ధం చేసుకోవాలని ఆదేశించామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పైప్ లైన్ ఇంటర్ కనెక్షన్ పనుల కోసం తక్కెళ్లపాడు హెడ్ వాటర్ వర్క్స్ లోని ఫిల్టరేషన్ పాయింట్ నిలిపివేయడం జరుగుతుందన్నారు. దీని వలన 31వ తేదీ సాయంత్రం నుండి సెప్టెంబర్ 2వ తేదీ ఉదయం వరకు త్రాగునీటి సరఫరా అంతరాయం కల్గునని, 2వ తేదీ సాయంత్రం నుండి పాక్షికంగా 3వ తేదీ ఉదయం నుండి యధావిదిగా సరఫరా జరుగుతుందని తెలిపారు. పనుల వలన నగరంలోని హెచ్ఎల్ఆర్, స్తంభాల గరువు, గుజ్జనగుండ్ల, ఏటి అగ్రహారం, ఏఎంసి, హోసింగ్ బోర్డ్ కాలనీ, కోర్ట్ కాంపౌండ్, కెవిపి కాలనీ, వికాస్ నగర్, శ్యామల నగర్, హనుమయ్య నగర్, నెహ్రూ నగర్, రాజీవ్ గాంధీ నగర్, బొంగరాలబీడు, వసంతరాయపురం, శారదా కాలనీ, రెడ్డిపాలెం, గోరంట్ల, నగరాలూ తదితర ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాకి అంతరాయం కల్గుతుందన్నారు. కావున నగర ప్రజలు గుంటూరు నగర పాలక సంస్థకు సహకరించి ముందుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

### రూ.2.35 కోట్ల కరెన్సీ నోట్లతో దర్శనమివ్వనున్న ధననాథుడు...

మంగళగిరి ఆగస్టు 29 ( లక్ష్యం న్యూస్)

మంగళగిరి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో...
20 సంవత్సరాలు నుండి సంక బాలాజీ గుప్తా యూత్ మరియు వ్యాపారస్తుల సౌజన్యంతో మెయిన్ బజార్లో గణనాథుని విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మంగళగిరి నగర పరిధిలోని మెయిన్ బజార్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడిని ధననాథుడుగా సిద్ధం చేస్తున్నారు. రూ.2.35 కోట్ల కరెన్సీ నోట్లతో శుక్రవారం గణనాథుడిని అలంకరించే పనిలో నిర్వాహకులు నిమగ్నమయ్యారు.ఆర్యవైశ్య సంఘం, సంక బాలాజీ గుప్తా యూత్, వ్యాపారస్తుల సౌజన్యంతో ధననాథుడిని సిద్ధం చేస్తున్నామని నిర్వాహకులు సంకా బాలాజీ గుప్తా తెలిపారు..



మంగళగిరి ఆగస్టు 29 ( లక్ష్యం న్యూస్ )

అనారోగ్యంతో బాధపడుతున్న దుగ్గిరాల గ్రామానికి చెందిన బెజ్జం వర్షిత కి మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.8,00,000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ) మంజూరైంది. బాధితురాలి ఇంటికి వెళ్ళి కుటుంబసభ్యులకు చెక్కును అందజేశారు. ఎల్వోసీ చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్ కు వర్షిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.చెక్కుని అందజేసిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు కేసంనేని శ్రీ అనిత,దుగ్గిరాల మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీ రాణి, గ్రామ పార్టీ అధ్యక్షులు కాకా బాబు, గద్దె వాసు,పర్వతనేని హర్షవర్ధన్,జున్ను ఖాన్ పఠాన్, నక్క చిరంజీవి, నాయుడు బాబురావు తదితరులు ఉన్నారు.



## వృద్ధాశ్రమంలో అన్నదానం

తెనాలి ఆగస్ట్29(లక్ష్యం న్యూస్) శ్రీ వెంకటేశ్వర యోగ సేవ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఇమ్మడిశెట్టి నాగరాజు తండ్రి ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్భంగా షిర్డీ సాయి వృద్ధాశ్రమం నందు అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమము ఎస్ వి యోగా కన్వీనర్ ముద్దా భక్తుని రమణయ్య పర్యవేక్షణలో జరిగింది.




### సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణాలు పంపిణీ

మంగళగిరి ఆగస్టు 29 ( లక్ష్యం న్యూస్) :

మంగళగిరి దేవస్థానం సెంటర్లోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంగళగిరి బ్రాంచ్ లో దేశవ్యాప్తంగా జరుగుతున్న మెగా ఎమ్మెస్ఎంఈ క్రెడిట్ ఔట్రీచ్ కార్యక్రమంలో భాగంగా బ్రాంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖాతాదారులకు రుణాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ముంబై సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఏడీ శ్రీనివాస్ హాజరై రుణాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 114 సంవత్సరాలు, మంగళగిరిలో బ్రాంచ్ ప్రారంభించి 14 సంవత్సరాలు అవుతుందన్నారు. బ్రాంచి ప్రారంభించిన 14 సంవత్సరాల్లో మంచి అభివృద్ధి సాధించడం అభినందనీయమన్నారు. బ్రాంచ్ లో కోటిన్నర రూపాయల రుణాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఔట్రీచ్ ప్రోగ్రాం ల వలన బ్యాంక్ గురించి ప్రజలకు తెలుస్తుందని కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు రీజినల్ హెడ్ పీ సతీష్, డీబీఎన్ గ్రూపు సంస్థల చైర్మన్ దేవతి భావనారాయణ, మంగళగిరి, కొల్లిపర, కుంచనపల్లి బ్రాంచ్ హెడ్ లు ఐ ప్రభు కిరణ్, వాసు నాయక్, ఏ నందగోపాల్, ఎస్ఎల్ఎం చైతన్య హైస్కూల్ డైరెక్టర్ శిందే బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.








# పింటిగంటల గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలు- 1,129 కోట్ల నిధులు మంజూరు



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమె మరో సారిగా గ్రామీణ ఆరోగ్య వ్యవస్థకు దూకుడైన మద్దతును అందించింది. సహా అన్ని 26 జిల్లాల్లో 4,472 గ్రామీణ ఆరోగ్య కేంద్రాల నిర్మించేందుకు ₹1,129 కోట్ల మంజూరు చేస్తున్నట్లు మధ్యాహ్న సమావేశంలో ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో ప్రస్తుతం నిర్మాణం నిలిచిన 2,309 కేంద్రాల పనిని పూర్తిచేయడం, అదనంగా VHCs 2,163 కొత్త కేంద్రాలను ప్రారంభించడం లక్ష్యంగా ఉంది. ఇందులో 696 కేంద్రాలు ప్రత్యేక పీఎమ్-ఆయుష్మాన్ భారత్ ది హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (గ్రవీ-ూదీఎ×వీ) క్రింద నిర్మించబడతాయి, మిగిలిన వాటికి 15వ విస్తరణ కమిషన్ నిధులు అందజేస్తోంది.

కేంద్ర ప్రభుత్వ ప్రతిదానిలో అధిక మేరకు 80% మద్దతు ఇస్తుండగా, మిగిలిన వాటికి రాష్ట్రం సమర్థవంతంగా సపోర్ట్ చేస్తున్నదని మంత్రి అన్నార. ప్రతి గ్రామానికి ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండాలని, దీని వల్ల తీబత్షుశ్రీ జూశీజూబశ్రీఫ్అశీఅకి తక్షణ వేటర్, వ్యాధినివారణ సేవలు అందే అవకాశాలు మెరుగవుతున్నాయని ఆయన సూచించారు.

ఈ నిర్మాణ పనులు వచ్చే ఒక్క సంవత్సరంలో పూర్తి చెయ్యాలని ప్రభుత్వం ప్రారంభించబోయే సమయం, రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటివి కూడ సమన్వయంగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి హితపూర్వకంగా చెప్పారు. గ్రామీణ ఆరోగ్యమాత్రమే కాకుండా, సంఘాలకు ప్రాథమిక భద్రత, జీవన ప్రమాణాల మెరుగుదలకు ఇది ఒక పునాది అంటున్నారు ప్రజాసేవకులు.

## కదిరిలో మత్తు వ్యక్తులు ప్రభుత్వ ఆసుపత్రి దాడి - వైద్య సిబ్బంది నిరసన



కదిరి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం అర్ధరాత్రి ఉద్రిక్తత నెలకొంది. మద్యం మత్తులో ఉన్న కొందరు వ్యక్తులు ఆసుపత్రిలోకి వచ్చి వైద్య సిబ్బందిని దాడి చేయడంతో పరిస్థితి ఉద్విగ్నంగా మారింది. స్థానికంగా జరిగిన గొడవలో గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం అక్కడి సిబ్బంది చూసుకుంటుండగా, వెంట వచ్చిన వారు అశ్రద్ధ ప్రవర్తిస్తూ, అకస్మాత్తుగా హింసకు దిగారు. వైద్య సిబ్బంది వారిని శాంతింపజేయడానికి ప్రయత్నించినప్పటికీ, మత్తులో ఉన్న వారు వైద్యులను తోసిపుచ్చి, ఆసుపత్రి పరికరాలపై కూడా విరుచుకుపడ్డారు.

ఈ ఘటనతో అక్కడి వాతావరణం కలకలంగా మారింది. భయంతో కొంతమంది రోగులు బయటకు పరుగులు తీశారు. ఆసుపత్రి సిబ్బంది నిరసనగా పనులు నిలిపివేయడం వల్ల ఆ రాత్రి వైద్య సేవలు అంతరాయం కలిగాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చి, హంగామా సృష్టించిన వారిపై కేసులు నమోదు చేశారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తెలిపారు.

ఈ దాడిని ఖండిస్తూ వైద్య సిబ్బంది సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తం చేశాయి. రోగుల సేవలో ఉన్న డాక్టర్లపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. వైద్యుల భద్రత కోసం ప్రభుత్వమే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో వైద్యుల పాత్ర ఎంతో ముఖ్యమని, వారి భద్రతలో లోపం ఉంటే ప్రజలకు సేవలు నిలిచిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

కదిరిలో చోటుచేసుకున్న ఈ ఘటన మరోసారి ప్రభుత్వ ఆసుపత్రుల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ప్రకృతితో పరిపూర్ణంగా అనుసంధానమైన జీవితం - ఉల్లాసం విద్యా కేంద్రం

థాయ్‌లాండ్‌లోని సికియో పట్టణంలో విద్యా రంగానికి కొత్త దిశను చూపే ఒక ప్రత్యేకమైన పాఠశాల నిర్మాణం జరిగింది. చీవిట్ చీవా - హోమ్ ఆఫ్ నేచర్ పేరుతో రూపొందిన ఈ ప్రాజెక్ట్, విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రకృతితో మమేకమై నేర్చుకునే వాతావరణాన్ని అందిస్తుంది. ఈ ఆలోచనకు రూపకల్పన చేసిన వారు ఆర్కిటెక్టులు తీరచై లీసురాప్లానోన్ మరియు థిటిఫోంగ్ పూన్తోంగ్.

ఈ ప్రాజెక్ట్ వెనుక ఉన్న ప్రధాన స్ఫూర్తి డాక్టర్ మార్విన్ డాన్కుల్. ఆయన 'సీడ్ టు టేబుల్' అనే భావనను ముందుకు తెచ్చి, పిల్లలు నేర్చుకోవలసింది కేవలం పాఠ్యాంశాలు మాత్రమే కాకుండా, భూమి సంరక్షణ, నీటి వనరుల నిర్వహణ, పునరుత్పాదక శక్తుల వినియోగం, వ్యర్థాల తగ్గింపు వంటి జీవిత నైపుణ్యాలని కూడా నేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

సుమారు 360 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ విద్యాసంస్థలో సహజ కాంతి, ఓపెన్ స్పేస్‌లు, బాహ్య తరగతి గదులు ఉన్నాయి. ఇవి విద్యార్థులకు తరగతి గదులకే పరిమితం కాకుండా, ప్రకృతిని అన్వేషించే, పరిశీలించే, అనుభవించే అవకాశం ఇస్తాయి.

2024లో పూర్తైన ఈ నిర్మాణం కేవలం పాఠశాలగానే కాకుండా, ఒక తత్వాన్ని ప్రతిబింబిస్తుంది. పాఠశాల అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో పర్యావరణ అవగాహన, బాధ్యతా భావం పెంపొందించే వేదిక కావాలని ఈ ప్రాజెక్ట్ నిరూపిస్తోంది.

ప్రకృతి, విద్య, వాస్తుశిల్పం అనే మూడు అంశాల సమన్వయంతో రూపుదిద్దుకున్న చీవిట్ చీవా భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు ఎలా ఉండాలన్నదానికి అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తోంది.

## విశాల్ – సాయి ధాంషికా నిశ్చితార్థం: ప్రేమ 15 ఏళ్ల స్నేహానంతర ఘట్టంలో

తమిళ హీరో విశాల్ తన 47వ పుట్టినరోజు సందర్భంగా నటి సాయి ధాంషికాతో నిశ్చితార్థం చేసుకున్నారు. చెన్నైలో సాదాసీదాగా జరిగిన ఈ వేడుకకు కుటుంబసభ్యులు, సన్నిహితులు మాత్రమే హాజరయ్యారు. 15 ఏళ్ల స్నేహం అనంతరం బంధం పెళ్లికి దారితీసింది. మొదట ఆగస్ట్ 29నే పెళ్లి జరగాల్సి ఉన్నా, భవన నిర్మాణం ఇంకా పూర్తికాకపోవడంతో వాయిదా వేసినట్లు విశాల్ తెలిపాడు. అభిమానులకు ఈ జంట నిశ్చితార్థం ఎంతో ఆనందాన్ని కలిగించింది.



పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం విడుదలకు వ ఝందే ఘన విజయాన్ని సాధిస్తోంది. అమెరికాలో ప్రీమియర్ షోలు కోసం ప్రారంభమైన టికెట్‌ల ప్రీ సేల్స్ మొదటి రోజే అంచనాలను మించి రికార్డులు సృష్టించాయి. కేవలం 24 గంటల్లోనే మూడు లక్షల అమెరికన్ డాలర్లకు పైగా టికెట్ అమ్మకాలు జరిగి, ఈ సినిమా మీదున్న అద్భుతమైన హైప్‌ను బయటపెట్టాయి. తెలుగు సినిమాలకు అమెరికాలో విశేష ఆదరణ ఉన్నప్పటికీ విడుదలకు వారం రోజుల ముందే ఇంత భారీ వసూళ్లు సాధించడం అరుదైన విషయం.

ఈ ప్రీ సేల్ విజయంతో ప్రస్తుతం నటించిన "దేవరా" మరియు నటించిన "పుష్ప 2" వంటి భారీ సినిమాలను మించి నిలిచింది. పవన్ కళ్యాణ్‌కు ఉన్న విశేషమైన అభిమాన బలం ఈ స్థాయిలో స్పందించడానికి కారణమని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటివరకు లభించిన ట్రెండ్ ఆధారంగా ఈ చిత్రం అమెరికాలో మూడు మిలియన్ డాలర్ల ప్రీమియర్ వసూళ్ల మైలురాయిని చేరే అవకాశముందని అంచనా వేస్తున్నారు. దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ డ్రామా ఇప్పటికే విడుదలైన టీజర్లు, పోస్టర్లు ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తిని కలిగించాయి. అనే ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ చిత్రం పవన్ కళ్యాణ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని అభిమానులు నమ్ముతున్నారు. అమెరికా మార్కెట్లో మొదలైన ఈ సంచలనం భారతదేశంలోనూ విడుదల రోజునే భారీ కలెక్షన్లు సాధించే అవకాశాన్ని పెంచింది. సినిమా ఇంకా థియేటర్లకు రాకముందే ఇంతటి హైప్ సృష్టించడం పవన్ కళ్యాణ్ స్టార్‌డమ్ ఎంత బలంగా ఉందో మరోసారి నిరూపించింది.

## విశాఖలో హడావుడితో కరోనా స్కూల్: విద్యార్థి చేతిపై రాష్ట్రీయ భయంకర చర్య

విశాఖపట్నంలోని శ్రీతానుష్ స్కూల్‌లో క్లాస్ 8-వ తరగతి విద్యార్థి చేయిపై ప్రధానోపాధ్యాయుడు ఒక ఇనుము టేబుల్‌తో హింసాత్మకంగా దాడి చేసిన ఘటన చెన్నైను కలకలం రేపింది. విద్యార్థిని ఏడుస్తూ ఫిర్యాదు చేయడంతో, తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. ప్రాథమిక విచారణలో ప్రిన్సిపాల్ తీవ్ర విమర్శలకు గురయ్యారు, బాధిత బాలిక తల్లి సామూహిక నిరసనను ఏర్పాటుచేయాలని భావిస్తున్నారు. హింసపై తక్షణ చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రభుత్వ విద్య సంరక్షణ విధానాన్ని మరింత పటిష్టం చేయాలని వారు కోరుతున్నారు. పాఠశాల ప్రదర్శన, విద్యార్థుల భద్రతకు సంబంధించి నిబంధనలు, శిక్షణ పద్ధతులను ఈ సంఘటన మరోసారి సమాజానికి విచారించాల్సిన అవసరం చూపించాయి.




## ఉక్కిరిబిక్కిరైన ఉత్తర తెలంగాణ

మెదక్, కామారెడ్డి, సిద్దిపేట, పెద్దపల్లి జిల్లాలో భారీ నష్టం సహాయక చర్యల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్ ఏరియల్ సర్వే హెలికాప్టర్ల సహాయంతో బాధితుల తరలింపు వందలాదిగా కొట్టుకుపోయిన చెరువులు, కుంటలు వేలాది ఎకరాల్లో వరి,ఇతర పంట నష్టం పొంగిపొర్లుతున్న శ్రీరాంసాగర్, ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టులు రెండు రోజులుగా నీట మునిగిన కామారెడ్డి కాలనీలు



ప్రభుత్వం సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. మరీ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని మెదక్, కామారెడ్డి జిల్లాల్లో కురిసిన వర్షానికి రోడ్లు, పంట పొలాలు, ఇల్లు అన్ని మునిగిపోవడమే కాకుండా చాలా భయంకరంగా మారి పోయాయి. తెలంగాణాలోని మెదక్, కామారెడ్డి జిల్లాలో 24 గంటల నుండి అత్యధిక
ఏరియల్ సర్వే ద్వారా వరద ప్రభావిత ప్రాం తాలను పరిశీలించెందుకు బేగంపేట విమా నాశ్రయం నుంచి ముఖ్యమంత్రి రేవంత్ 34 బయలుదేరారు. సీఎం వెంట ఏరియల్ సర్వేకు బయలుదేరిన మంత్రి ఉ త్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పెద్దపల్లి, కామారెడ్డి, మెదక్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు.

## సీఎస్కు ఎక్స్టెన్షన్?



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కె. రామకృష్ణారావు భవితవ్యం కొద్ది గంటల్లో తేలిపోనుంది. మామూలుగానైతే ఆయన ఈనెల 31వ తేదీన పదవీ విరమణ చేయాలి.కానీ సీఎస్కు ఎక్స్టెన్షన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మేరకు కేంద్రానికి ఇదివరకే విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి కేంద్రం సుముఖంగా ఉందని సమాచారం. ఆయన పదవీ కాలం మూడు నెలల నుంచి ఆరునెలల పొడగించే అవకాశాలున్నాయి. మరోవైపు ఆ పదవిని ఆశిస్తున్న ఇతర సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారులు తమ వంతు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. దీంతో ప్రస్తుత సీఎస్కు కొనసాగింపునిస్తారా. లేక కొత్త వారిని నియమించుకోవాలని సూచిస్తారా అనేది కొంతమేరకు సస్పెన్స్ మారింది. అదే జరిగితే... ఆర్థిక రంగంలో నిష్ణాతులైన కె.రామకృష్ణారావును ఆర్థిక సలహాదారుగా నియమించుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

## జే ఆర్ ఎస్ పేపర్ ప్లేట్స్ యూనిట్ ప్రారంభం

**- జే ఆర్ ఎస్ పేపర్ ప్లేట్స్ యూనిట్ ని ప్రారంభించిన జనసేనపార్టీ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ**




**నాదెండ్ల ఆగస్టు 11 (లక్ష్యం న్యూస్):** గణపవరం గ్రామంలోని బొడ్రాయి సెంటర్ వద్ద జె ఆర్ ఎస్ పేపర్ ప్లేట్స్ యూనిట్ ను జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలకలూరిపేట జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ, ఉమ్మడి గుంటూరు జిల్లా జాయింట్ సెక్రటరీ షేక్ సుభాని హాజరయ్యారు.గ్రామ యువ నాయకులు అక్కిశెట్టి మురళి, గ్రామ పెద్దలు వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండలనేని చరణ్ తేజ మాట్లాడుతూ, యువత ఇలాంటి స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేయడం ద్వారా ఆర్థికంగా బలపడటంతో పాటు, మరికొంతమందికి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని అన్నారు. జే ఆర్ ఎస్ పేపర్ ప్లేట్స్ యూనిట్ యజమానులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. షేక్ సుభాని మాట్లాడుతూ, స్థానిక యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ఈ యూనిట్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ యూనిట్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద విద్యార్థి చదువుకు అధికారుల ఆర్థిక చేయూత

**- అధికారులను ప్రత్యేకంగా అభినందించిన శాసనసభ్యులు జూలకంటి**



**(లక్ష్యం ప్రతినిధి కారంపూడి) :** పేద విద్యార్థి చదువుకు అధికారులు ముందుకు వచ్చి ఆర్థిక చేయూత చేయడం ఎంతో సంతోషమని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం లో చంద్రబాబు ప్రవేశపెట్టిన పీ-4 సంకల్పం లో భాగంగా కారంపూడి మండల పరిధిలోని వేపకంపల్లి గ్రామానికి చెందిన బద్రి సాంబశివరావు కుమార్తె సౌమ్యకు ఉన్నత చదువులు నిమిత్తం రూ. 50 వేల నగదును అధికారులు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి చేతుల మీదిగా ఆ విద్యార్థికి అందజేశారు. ఈ సందర్భంగా మాచర్ల శాసనసభ్యులు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కారంపూడి మండల పరిషత్ కార్యాలయం అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థికి ఆర్థిక చేయూత చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పీ -4కార్యక్రమం సంకల్పంలో భాగంగా ప్రతి ఒక్కరు భవిష్యత్తులను మార్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎంత కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ సిఎంను ఆదర్శంగా తీసుకుని ఉన్నవారు.. లేనివారిని ఆర్థిక చేయూత చెయ్యాలి అనీ అయన అన్నారు. అనంతరం మండల పరిషత్ అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంగులూరి. అంజయ్య, పంగులూరి. పుల్లయ్య, మండల అధ్యక్షులు గోళ్ళ. సురేష్ యాదవ్, చప్పిడి రాము, మునుగోటి సత్యం, బుసా. రామాంజనేయులు ఉన్నం. లక్ష్మీనారాయణ, బొల్లినేడి. శ్రీనివాసరావు, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, తహసిల్దార్ వెంకటేశ్వర నాయక్, వ్యవసాయ శాఖ అధికారి పోట్ల. నరసింహారావు తదితర అధికారులు పాలుగోన్నారు..

## పుట్టపర్తికి 5 టన్నుల నిమ్మకాయపచ్చడి,లక్ష లీటర్ల మినరల్ బాటిల్స్ అందించనున్న కుమార్ పంప్స్




**తెనాలి ఆగస్ట్11(లక్ష్యం న్యూస్) :** స్థానిక సుల్తానాబాద్ లోని ఇండస్ట్రీయల్ ఎస్టేట్స్ కుమార్ పంప్స్ ఆధ్వర్యంలో పుట్టపర్తి సత్యసాయి బాబా శతజయంతి సందర్భంగా 5 టన్నుల నిమ్మకాయ పచ్చడి, లక్ష లీటర్ల మినరల్ వాటర్ బాటిల్స్ ఉచితముగా పుట్టపర్తికి పంపిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. నవంబరు 16 వ తారీఖు నుండి 23వ వారిఖు వరకు ఉచిత భోజన ఏర్పాట్లు సెంట్రల్ ట్రస్టు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం మొత్తం మీద 26 జిల్లాల నుండి 290 మంది ప్రతినిధులు, బొమ్మిడాల కల్యాణ మండపంలో సమావేశం అవుతున్నట్లు తెలిపారు. సత్యసాయి సేవా సంస్థల సభ్యులు సేవలు అందిచ్చ వచ్చునని తెలిపారు. కుమార్ పంప్స్ మేనేజింగ్ డైరెక్టర్ భార్య కొత్త వసుంధర, మేనేజర్ కొడాలి మల్లిశ్వరి, సంపూర్ణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అలాగే పాడేరులోని ఆదివాసులకు 10లక్షల విలువ కలిగిన ఫినోలెక్స్ పైపులు ఉచితముగా అందజేస్తున్నా మని తెలిపారు. ఆదివాసులకు త్రాగునీరు లేనందువలన కొండ చరిచరియలు నుండి వచ్చే నీటిని శుద్ధి చేసి పైపుల ద్వారా నీరు అందజేస్తామని తెలిపారు.నవంబరు 23న కేంద్రరాష్ట్రప్రభుత్వాలు సత్యసాయిబాబా పుట్టినరోజును పండగ రోజుగా ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## అపర కర్మశాలను ప్రారంభించిన డాక్టర్ వజ్రాల శివ కుమార్



**తెనాలి ఆగస్టు11(లక్ష్యం న్యూస్) :** తెనాలి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గురవయ్య కాలనీనందు విశ్వ బ్రాహ్మణ అపర కర్మశాలను ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ వజ్రాల శివకుమార్ ప్రారంభోత్సవము చేశారు.ఈ కార్యక్రమమునకు సంఘ అధ్యక్షులు గుంటముక్కల అర్జున్, ప్రధాన కార్యదర్శి శేషు బాబు,కోశాధికారి తమపాల లక్ష్మీ ప్రసాద్, సంఘ పెద్దలు కర్రీ వెంకటేశ్వరరావు, పట్నం మణికుమార్, మామిడి బత్తుల సుబ్రహ్మణ్యం, హరిదాసు గౌరీ శంకర్, గల్లా సతీష్, శరత్, ఉదయ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నివేదికల ఆధారంగా మాపై ఒత్తిళ్లు తేవడం తగదు!

- ◆ ప్రభుత్వం దయచేసి అర్థం చేసుకోవాలి ◆ 'దీపం-2' కింద ఇప్పటికే 2 కోట్ల సిలిండర్లు డోర్ డెలివరీ చేశాం
- ◆ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి

**విజయవాడ,(లక్ష్యంప్రతినిధి)ఆగస్టు9:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'దీపం-2' పథకం కింద ఇప్పటి వరకు 2 కోట్ల గ్యాస్ సిలిండర్లను లబ్ధిదారులకు డోర్ డెలివరీ చేసినట్లు ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో ఈ పథకాన్ని మరింత విజయవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా వున్న 1200 ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లంతా ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలుస్తామని ప్రకటించారు. గ్యాస్ సిలిండర్ల డోర్ డెలివరీ విషయంలో ఎదురవుతున్న సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్ తమ అసోసియేషన్ ముఖ్య నాయకులతో ప్రత్యేకంగా చర్చించారని, ఈ సందర్భంగా తమ సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని శ్రీనాథ్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 'ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా వినియోగదారుల అభిప్రాయాలను సేకరించడం, ఆ నివేదికల ఆధారంగా అన్ని జిల్లాల్లో అధికారులు ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లపై ఒత్తిడి తెస్తుండటంతో మా వర్క్ ఫోర్స్ పై ప్రతికూల ప్రభావం పడుతోంది. జిల్లాల్లో అధికారుల ఒత్తిళ్లు ఇలాగే కొనసాగితే గ్యాస్ సిలిండర్ల డోర్



డెలివరీ విధానం ఇబ్బందుల్లో పడే ప్రమాదం వుంది. అప్పుడు వినియోగదారులే స్వయంగా గోడౌన్ల వద్దకు, లేదా డెలివరీ ఆటోల వద్దకు వచ్చి సిలిండర్లను తీసుకువెళ్లాల్సి రావచ్చు. ప్రభుత్వం దయచేసి ఈ పరిస్థితిని అర్థం చేసుకోవాలి' అని ఆయన కోరారు. తమ సమస్యల పట్ల కమిషనర్ సానుకూలంగా స్పందించారని ప్రకటనలో శ్రీనాథ్ రెడ్డి వివరించారు.

# పేట ప్రజలకు అత్యాధునిక స్త్రీ, ప్రసూతి వైద్యసేవలు

- ◆ రోగులపై అనవసర భారం పడకుండా మెరుగైన సేవలు ◆ రోగితో ఆప్యాయంగా మాట్లాడి, చికిత్స ద్వారా స్వంతన చేకూరుస్తూ
- ◆ ప్రజల మన్ననలు పొందుతున్న లీలావతి ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సుష్మలావు.






**చిలకలూరిపేట ఆగస్టు 11 (లక్ష్యం న్యూస్) :** వైద్యోనారాయణో హరి అనే నానుడి ప్రకారం వైద్యుడు భగవంతుడైన నారాయణుడి స్వరూపం. ప్రజలు కూడా దేవుడు జన్మనిస్తే డాక్టరు పునర్జన్మని స్తాడు అనే విషయాన్ని త్రికర్ణశుద్ధిగా నమ్ముతారు. ఇటువంటి పవిత్రమైన వైద్య వృత్తిలో ప్రసూతి వైద్యుల పాత్ర అత్యంత కీలకం. ప్రతి స్త్రీకి మాతృత్వం తియ్యని కల. బిడ్డకు జన్మనివ్వడం తల్లికి పునర్జన్మ వంటిదే. ప్రసవ సమయంలో ఒక్కోసారి తల్లి ప్రాణం కోల్పోయే పరిస్థితి ఉంటుంది. ఓ కొత్త ప్రాణిని ప్రపంచంలోకి తీసుకురావడం, తల్లి ఆరోగ్యాన్ని కాపాడటం ప్రసూతి వైద్యులకు బాధ్యత. ఇటువంటి గురుతర బాధ్యత చేపట్టి చిలకలూరిపేట పట్టణంలో అనతి కాలంలోనే ప్రజల మన్ననలను పొందుతున్నారు లీలావతి ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సుష్మలావు.పేదలపై అనవసర వైద్య ఖర్చుల భారం తగ్గించి, మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఆమె పనిచేస్తున్నారు.

**ఫ్రెండ్లీ డాక్టర్‌కు నిలువెత్తు నిదర్శనం**

రోగులతో ప్రవర్తించే విధానం, నైతిక విలువలతో విధుల పట్ల అత్యంత అంకితభావాన్ని ప్రదర్శించి వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ సుష్మలావు చిలకలూరిపేట పరిసర ప్రాంత ప్రజలకే కాదు. ప్రకాశం, బాపట్ల జిల్లా ప్రజలకు చేరువయ్యారు. రోగులకు వైద్యంతోపాటు వారిలో మానసిక దృఢత్వాన్ని కూడా పెంపొందించే విధంగా వారితో మాట్లాడాలని సీనియర్ వైద్యులు సూచిస్తుంటారు. రోగులు వారి వైద్యుడితో మాట్లాడేటప్పుడు, వారు తమ సమస్యలను శ్రద్ధగా వింటారని, వారి ఆందోళనలను అర్థం చేసుకుంటారని ఆశిస్తారు. అత్యధిక ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఇటువంటి ఆశించటం కష్టం. కాని ఇందుకు భిన్నంగా డాక్టర్ సుష్మ వ్యవహార శైలీ ఉంటుంది.రోగులతో స్నేహపూర్వక సంబంధం కొనసాగించి రోగులు చెప్పేది శ్రద్ధగా వినడం, అందుకు అనుగుణంగా వైద్య సేవలు అందించటంతో ప్రెండ్లీ డాక్టర్‌గా ప్రజల నుంచి మన్ననలు పొందుతున్నారు.

**పేట ప్రజలకు అత్యాధునిక వైద్యసేవలు**

నేటి ఆధునిక జీవనశైలి, ఒత్తిడితో కూడిన పరిస్థితులు, అసమతుల్య ఆహారం ఇవన్నీ మహిళల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ప్రాథమిక దశల్లో కనిపించే కొన్ని లక్షణాలను నిర్లక్ష్యం చేయడం వల్ల, చిన్న సమస్యలే పెద్ద వ్యాధులుగా మారే ప్రమాదం ఎక్కువ. అలాంటి అన్ని రకాల వ్యాధులకు అత్యాధునిక వైద్యసేవలు లీలావతి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయి. అన్ని రకాల స్త్రీ వ్యాధులకు, గర్భిణీ, ప్రసూతి, సంతాన సాఫల్యత కు సంబంధించినవైద్యసేవలు అందిస్తున్నారు.ముఖ్యంగా అన్ని రకాల లాపరోస్కోపిక్ సర్జరీలు నిర్వహిస్తున్నారు.డయాగ్నస్టిక్ లాపరోస్కోపీ, లాపరోస్కోపిక్ ట్యూబల్ లిగేషన్, ట్యూబల్ రీకెనలైజేషన్. లాపరోస్కోపిక్ ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ మేనేజ్మెంట్, లాపరోస్కోపిక్ ఓవేరియన్ సిస్టెక్టమీ, లాపరోస్కోపిక్ మైయోమెక్టోమీ, లాపరోస్కోపిక్ హిస్టెరెక్టమీ, లాపరోస్కోపిక్ ఎండోమెట్రియోసిస్ సర్జరీ లాంటి లాపరోస్కోపిక్ సర్జరీలు డాక్టర్ సుష్మ లావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

**సంతానం లేని దంపతులకు**

వివాహమైన దంపతులకు సంతాన భాగ్యం ఓ ఆకాంక్ష.. ఓ ఆశ.. ఓ అవసరం. తమ వారసుల కోసం తహతహలాడని వారుండరు. ప్రతి స్త్రీ కూడా మాతృత్వాన్ని ఆస్వాదించాలని, అనుభవించాలని ఉవ్విళ్లూరుతుంది. ప్రతి స్త్రీ అమ్మా అని... ప్రతి పురుషుడు నాన్నా అని పిలిపించుకునేందుకు ఈ సృష్టిలో ఎన్నో సహజ మార్గాలున్నాయి. ఆ అదృష్ట భాగ్యం మాకు లేదే అని మధనపడిపోతున్న వారి కోసం వైద్య శాస్త్రం ప్రత్యామ్నాయంగా కొన్ని విధానాలను కూడా సృష్టించింది. ఇందులో భాగంగానే సంతానం లేని దంపతులకు లీలావతి ఆసుపత్రి అతి తక్కువ ఖర్చుతోనే మార్గం సుగమనం చేస్తోంది. సంతాన లేమికి కారణాలు అన్వేషించటం, అందుకు అవసరమైన సూచనలు అందజేయటంతో పాటు అవసరమైన వైద్య సేవలు అందజేస్తున్నారు.

**మాతా, శిశువు సంరక్షణలో**

గర్భం దాల్చినది మొదలు ప్రతి నెలా ప్రత్యేకమే! గర్భంలో పిండం సక్రమంగా ఎదగాలంటే బిడ్డ పోషణకు సరిపడా బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి. ఇందుకోసం మాంసకృత్తులు ఎక్కువగా ఉండే గుడ్లు, చేపలు తినాలి. శాకాహారులైతే బ్రకోలీ, పుట్టగొడుగులు, తృణధాన్యాలు, పప్పులు, నట్స్, ఆకుకూరలు తీసుకోవాలి ఇలాంటి విషయాలు చెబుతూ ఈ క్రమంలో లీలావతి ఆసుపత్రి తల్లిలా ఆదరిస్తుంది. గర్భిణీలకు అవసరమైన అన్ని రకాల వైద్య సలహాలు అందజేస్తూ సాధారణ కాన్పు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. అత్యవసరం అయితే తప్ప సిజేరియన్‌కు సిఫార్స్ చేయటం లేదు. ప్రస్తుత తరుణంలో గర్భిణీలకు ఇది ఉపసమనం కలిగించే వార్తే. శిశువు జన్మించినప్పటి నుంచి కూడా అవసరమైన బాలింతకు అవసరమైన అన్ని రకాల వైద్యసేవలు అందజేస్తూన్నారు.

వైద్య వృత్తి పట్ల 10 సంవత్సరాలు పూర్తి నిబద్ధత, నిజాయతీ, ఉదారత చూపుతూ వైద్య వృత్తికి వన్నె తెస్తున్న లీలావతి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సుష్మ లావుకు ప్రజల నుంచి అనుహ్యంగా నానాటికి మద్దతు లభిస్తుంది. రోగితో ఆప్యాయంగా మాట్లాడి, చికిత్స ద్వారా సాంత్వన చేకూరుస్తూ,ఎంతమందికి నయం చేశాం, ఎందరికి ప్రాణదానం చేశాం, ఎన్ని కుటుంబాల్లో ఆనందం నింపామన్న భావన తో రోగి సంక్షేమమే అత్యున్నతమనే నమ్ముతున్న 10 సంవత్సరాలుగా వైద్యురాలు సుష్మ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

# కార్పొరేట్ శక్తుల గుప్పెట్లో నరేంద్ర మోడీ

- ◆ మోడీ అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి
- ◆ పెట్టుబడిదారులకు కార్పొరేట్లరకు దాసోహం అనేలా నరేంద్ర మోడీ ఇది విధానాలు
- ◆ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్

**మంగళగిరి ఆగస్టు 11 ( లక్ష్యం న్యూస్) :** కార్పొరేట్ శక్తుల గుప్పెట్లో నరేంద్ర మోడీ సర్కార్ పయనిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ విమర్శించారు. సోమవారం మంగళగిరి పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయం వేములపల్లి శ్రీకృష్ణ భవన్లో సిపిఐ నియోజకవర్గ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జంగాల తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం దేశ ఆర్థిక పారిశ్రామిక వ్యవస్థలను గుజరాత్ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న నల్లధనం మొత్తాన్ని తీసుకొస్తానని చెప్పి నల్లధనం మొత్తాన్ని పెట్టుబడిదారీ వ్యవస్థకు తరలించిన ఘనుడు మోడీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని జంగాల అన్నారు. స్మార్ట్ మీటర్లను ఆయా రాష్ట్రాలపై బిగించాలని ఒత్తిడి చేస్తూ విద్యుత్ వినియోగదారులపై మరో పెనుబారం మోపుతున్నారని జంగాల అన్నారు. ఇప్పటికే సర్ చార్జీలు సర్దుబాటు చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులను దోచుకుంటున్న




ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్ల పేరుతో అదానికి ఊడిగం చేసేందుకు స్మార్ట్ మీటర్ల పేరుతో అదనపు ఆదాయం నరేంద్ర మోడీ తన మిత్రుడైన అదానికి దోచుపెడుతున్నాడని జంగాల మండిపడ్డారు. విద్యుత్ వినియోగదారులు మాత్రం విద్యుత్ బారాలు భరించలేక అల్లాడిపోతున్నారని జంగాల అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒక నియత లాగా వ్యవహరిస్తున్నారని ట్రంప్ ను మోడీ కనీసం ఒక్క మాట అనలేకపోతున్నారని జంగాల విమర్శించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్లక్ష్యం కారణంగానే దేశంలో ఓటర్ల జాబితాపై గందరగోళం ఏర్పడిందని జంగాల ఆరోపించారు. ఈనెల 17, 18 తేదీలలో జరుగు గుంటూరు జిల్లా 26 మహాసభలను జయప్రదం చేయాలని, అలాగే ఆగస్టు 23, 24, 25 తేదీలలో ఒంగోలు నగరంలో జరగనున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జంగాల పిలుపునిచ్చారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ సంవత్సరంలో పార్టీ మహాసభలు జరుపుకోవాలని ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని ఆయన అన్నారు. భారతదేశ వ్యాప్తంగా ప్రతి మూడేళ్లకొక్కసారి కమ్యూనిస్టు పార్టీ మహాసభలు నిర్వహించుకోవడం జరుగుతుందని తిరుపతయ్య అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలపై పెనుబారాలు వేస్తూ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతుందని ఆయన ఆరోపించారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లను రాష్ట్ర ప్రభుత్వం బిగించడానికి ఉపసంహరించుకోవాలని తిరుపతయ్య అన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం పడుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్ర మోడీ గత 11 సంవత్సరాల కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని ఆయన అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల అవకాశాలు కల్పించడంలో విఫలం చెందిన నరేంద్ర మోడీ దేశ సంపదను మాత్రం తన కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ వారి సంపద పెంచుతున్నాడే తప్ప సామాన్య ప్రజల వేదనను పట్టించుకోవడంలేదని తిరుపతయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వర రావు, సిపిఐ సీనియర్ నాయకులు ముసునూరి సుహాస్, బత్తూరి మోహనరావు, గుడిమెట్ల శివకుమారి, జాలాది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న టి. రమేష్

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 11 (లక్ష్యం ప్రతినిధి) :** హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ కమిటీ ఆధ్వర్యంలో అందించే ప్రతిభ పురాస్కారాలలో సోషల్ సర్వీస్ విభాగంలో బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు కుత్బుల్లాపూర్ జర్నలిస్ట్ టి రమేష్ కు లభించింది.ఆదివారం రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో మానేపల్లి జ్యువెలర్స్ అధినేత, స్వర్ణగిరి దేవాలయము వ్యవస్థాపకుడు అయినా మానేపల్లి రామారావు మరియు తెలంగాణ ఆర్య వైశ్య ఫెడరేషన్ ఛైర్మెన్ కల్వ సుజాత తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు ఈ అవార్డు ను అందజేశారు. గత 30 సంవత్సరాలు గా జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజాసమస్యలపై, ఆధ్వవిధంగా జర్నలిస్టుల సమస్యలపై అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు.



నాటి ఉమ్మడి నల్లగొండ నేడు యాదాద్రి జిల్లలో వార్త, మరియు ఆంధ్రజ్యోతి పత్రికలో పనిచేశారు. ప్రస్తుతం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జర్నలిస్టుగా పనిచేస్తున్న టి రమేష్ కు బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు రావడం సంతోషంగా ఉందని పలువురు ప్రజాప్రతినిధులు అయనను అభినందించారు. ఈ సందర్బంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సుభాష్ నగర్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జీడీమెట్ల సి ఐ జి మల్లేష్ లు జర్నలిస్ట్ టి రమేష్ ను అభినదించారు.

# నేతన్నలను కార్పొరేట్ వ్యాపారుస్తులుగా తయారు చేయడమే మంత్రి నారా లోకేష్ ధ్యేయం

◆ చేనేతలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా మంగళగిరిలో భారీ ర్యాలీ ◆ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న చేనేత వృత్తి దారులు, కళాకారులు, చేనేత కుటుంబ సభ్యులు ◆ నేతన్నల జీవితాల్లో ఇప్పుడు వెలుగులు విరజిమ్ముతున్నాయని నేతన్నలు హర్షం






**మంగళగిరి ఆగస్టు 11 ( లక్ష్యం న్యూస్) :** మంగళగిరి టౌన్: నేతన్నలను కార్పొరేట్ వ్యాపారుస్తులుగా తయారు చేయడమే మంత్రి నారా లోకేష్ ధ్యేయమని చేనేత నాయకులు పేర్కొన్నారు. చేనేత రంగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహిస్తూ చేనేతల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో వారికి ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా ధన్యవాదాలు తెలుపుతూ మంగళగిరి పట్టణంలో చేనేత వృత్తి దారులు, కళాకారులు, చేనేత కుటుంబ సభ్యులు, మహిళలు సోమవారం ఉదయం 100 అడుగుల చీరతో భారీ ర్యాలీ నిర్వహించారు. పాతమంగళగిరి శ్రీ భద్రావతి సమేత శ్రీభావనారుషి స్వామివార్ల దేవస్థానం వద్ద నుంచి హుస్సేన్ కట్ట, మిద్దె సెంటర్, మెయిన్ బజార్ మీదుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం పాలైన నేతన్నల జీవితాల్లో ఇప్పుడు వెలుగులు విరజిమ్ముతున్నాయని నేతన్నలు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో నేతన్నలకు ఇచ్చిన హామీలను ఏడాదిలోనే అమలు చేసి నేతన్నల నేస్తంగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు. యువనేత, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్రలో చేనేత కుటుంబాల సమస్యలను ప్రత్యక్షంగా చూశారని, అందుకే వారికి నిత్య ఆదరణగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. చేనేతలకు 200 యూనిట్లు, పవర్ లూమ్‌లకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు, రూ.5 కోట్ల త్రిఫ్ట్ ఫండ్ కేటాయింపు చేనేత రంగానికి ఊతమిస్తాయన్నారు. రాష్ట్రంలో మగ్గాల మీద 50 వేల నేతన్నలు, మర మగ్గాలపై 11,500ల మంది ఆధారపడి జీవిస్తున్నా వారికి ఈ పథకం ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో తొడ్పాటు అందిస్తుందన్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడానికి టాటా తనేరియా, ఆదిత్య బిర్లా గ్రూప్, తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్సోనూ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా 92,724 మంది నేతన్నలకు నెలకు రూ.4 వేలకు పెన్షన్ను అందజేస్తున్నట్లు తెలిపారు. మొదటి ఏడాది పింఛన్ల రూపంలోనే రూ.370.89 కోట్లు లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. చేనేతలకు త్రిఫ్ట్ పథకం కింద 2024-25లో రూ.5 కోట్లు, 2025-26లో మరో రూ.5 కోట్లు కేటాయించామన్నారు. క్యాష్ క్రెడిట్ కార్డులతో సహకార సంఘాలకు బ్యాంకు రుణాలు అందజేస్తున్నామని చెప్పారు. నేటి తరానికి అనుగుణంగా నూతన వస్త్రాల తయారీలో ఐదు జిల్లాల్లో నేతన్నలకు నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. తెలుగు వారి చేనేత వస్త్రాలను ప్రోత్సహించేందుకు దేశవిదేశాల్లో విక్రయాలకు పెంచేందుకు ప్రముఖ నగరాల్లో ఎగ్జిబిషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ముడి పదార్థాల సరఫరా పథకం నూలుపై 15 శాతం సబ్సిడీని ప్రభుత్వం అందజేస్తుంది. వ్యవసాయం తరువాత అత్యధికంగా ప్రజలు ఆధారపడ్డ చేనేత రంగం జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో చేనేత రంగాన్ని నిర్వీర్యం చేయడంతో నేతన్నల ప్రతిభ మసక బారిందన్నారు. 2014-19వరకు టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన చేనేత పథకాలు, ఆర్థిక ప్రోత్సాహకాలు, రాయితీలను ఎత్తివేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులను సైతం పక్కదారి పట్టించిందన్నారు.

ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ చేనేత వస్త్రాలను ప్రోత్సహిస్తున్న కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులకు సైతం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. 2019-24 మధ్య కాలంలో చేనేతలు అనేక రకాల ఇబ్బందులకు గురై అన్ని విధాలా నష్టపోయారన్నారు. నాడు నేతన్నలకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ అండగా నిలిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేతలను కార్పొరేట్ వ్యాపారస్తులుగా తయారు చేయడమే మంత్రి నారా లోకేష్ ధ్యేయం అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్థికంగా, సామాజికంగా నేతన్నలకు అభివృద్ధి చేస్తామని భరోసా కల్పించారన్నారు. నేతన్నలకు 365 రోజులు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో రూ.10 వేల కోట్లతో నూతన టెక్స్టైల్స్ పాలసీని రూపొందించారన్నారు. ఆప్కో నేతృత్వంలో ఈ కామర్స్ ద్వారా నేరుగా వినియోగదారుల ఇళ్ల వద్దకే చేనేత వస్త్రాలను డెలివరీ చేసే విధంగా నూతన విధానానికి నాంది పలికినట్లు చెప్పారు. జాతీయ హ్యాండ్ లూమ్ అభివృద్ధి ప్రోగ్రాం కింద 2024-25లో 10 క్లస్టర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం ద్వారా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు. వీవర్స్ ముద్రా స్కీమ్ ద్వారా చేనేతలకు రుణాలు అందజేయడంతో పాటు గత ప్రభుత్వం నిలిపివేసిన త్రిఫ్ట్ నిధులను మళ్లీ అమలులోకి తీసుకొచ్చిన కూటమి ప్రభుత్వం 5,386 నేతన్నలకు రూ.5 కోట్లను విడుదల చేసిందన్నారు. అంతేకాదు, చేనేత కుటుంబాలకు ఆరోగ్య బీమా పథకాన్ని వర్తింపజేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. మంగళగిరిలో మంత్రి నారా లోకేష్‌కు ఇచ్చిన మేజార్టీని దృష్టిలో పెట్టుకొని మంగళగిరి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని వ్యాఖ్యనించారు.

టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ నేతన్నల జీవితాలు నూలులోనే నలిగిపోకుండా, మగ్గంలోనే మగ్గిపోకుండా వారి ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని చెప్పారు. 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రారంభించిన పథకాలు చేనేత కుటుంబాల్లో ఆనందం నింపాయన్నారు. జాతీయ దినోత్సం రోజున మంత్రి నారా లోకేష్ చేనేతల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లగా వాటిని పరిగణలోకి తీసుకొని రాష్ట్రంలో ఉన్నటువంటి చేనేత కళాకారులకు కూటమి ప్రభుత్వం తరుపున కొన్ని సంక్షేమ పథకాలకు వాగ్దానాలు చేయడంతో పాటు అమలు చేయడానికి కూడా నిర్ణయం తీసుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేనేతలకు అమలు చేయని సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. దేశంలో చేనేత పరిశ్రమ కోసం నిరంతరం పోరాడిన రాజ్యసభ మాజీ సభ్యుడు, చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని, టిడ్కో గృహసముదాయాల వద్ద నిర్మించే అతి పెద్ద పార్కుకు ప్రగడ కోటయ్య పేరు పెట్టాలని నిర్ణయించామనడం అలాగే ప్రగడ కోటయ్య జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మంత్రి లోకేష్ ప్రతిపాదించగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటన చేయటం రాష్ట్రంలోని చేనేత వర్గాలకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల్లో ఉన్న చేనేత మహిళలకు రూ.10 వేలు విలువ చేసే నూలును కూటమి ప్రభుత్వం అందజేసిందన్నారు. ఈ పథకం అమలు కోసం కూటమి ప్రభుత్వం ఏటా రూ.125 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. దీనితో పాటు చేనేత విక్రయాలు పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా వీవర్స్ శాలలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ 2024 సాధారణ ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేతన్నలకు మేలు కలిగేలా కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలపై సీఎం చంద్రబాబు నాయుడు వారాల జల్లు కురిపించడం పట్ల చేనేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు చేనేతలకు మగ్గాలు ఉన్న వారికి 200 యూనిట్లు, మరమగ్గాలు ఉన్నవారికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ను అమలు చేయటం జరుగుతుందన్నారు. దీని వలన మగ్గాలు ఉన్న వారకి సంవత్సరానికి రూ.15,000 వరకు, మరమగ్గాలు ఉన్న వారికి రూ.30,000 వరకు ప్రభుత్వం అసరా అందింస్తుందన్నారు.

మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకతో చేనేతల బతుకుల్లో వెలుగులు విరజిమ్ముతున్నాయని అన్నారు. చేనేతలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మంత్రి నారా లోకేష్ చొరవతో కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఉచిత విద్యుత్ పథకం, చేనేత వస్త్రాలపై అయిదు శాతం మినహాయింపు, త్రిఫ్ట్ నిధులు చేనేతల ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయన్నారు. నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు వారి కుటుంబాలు గౌరవ ప్రదమైన జీవనం సాగించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రణాళికలు అమలు చేస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో చేనేత వృత్తి దారులు, కళాకారులు, చేనేత కుటుంబ సభ్యులు, టీడీపీ, జనసేన, బీజేపీ నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్నదాతా సుఖీభవా.. చంద్రబాబు జయీభవ : ప్రత్తిపాటి

- నియోజకవర్గంలో అన్నదాతా సుఖీభవ విజయోత్సవ వేడుక - రైతుల ఆనందోత్సాహాల మధ్య కోలాహాలంగా సాగిన ట్రాక్టర్ ర్యాలీ - రైతులు మహిళలతో కలిసి ట్రాక్టర్ నడిపిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి.
- అన్నంపెట్టే రైతన్నకు అండగా నిలిచిన చంద్రబాబుతో పాటు, మోదీ..పవన్ కల్యాణ్ చిత్రపటాలకు ధాన్యాభిషేకం చేసిన అన్నదాతలు







**చిలకలూరిపేట ఆగస్టు 11 (లక్ష్యం న్యూస్) :** అందరి కడుపు నింపే రైతన్నకు ఏ కష్టం రాకూడదని, శ్రమతో సేద్యం చేస్తూ.. రక్తంతో పంటలు పండిస్తున్న అన్నదాతకు అండగా నిలిచి, అతనికష్టంలో కొంతైనా పంచుకోవాలనే సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నదాతా సుఖీభవ పథకం ప్రవేశపెట్టారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇటీవల విడుదలచేసిన అన్నదాతాసుఖీభవం పథకం ఆర్థిక సాయం రైతుల్లో ఆనందాన్ని నింపిందన్న ప్రత్తిపాటి.. పంటలకు గిట్టుబాటు ధర సహా అన్ని అంశాల్లో ఆరుగాలం శ్రమించే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటే, ఆ శ్రమజీవులు నేల నుంచి బంగారం పండిస్తారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. చిలకలూరిపేట మండలం మురికిపూడిలో జరిగిన అన్నదాతా సుఖీభవ విజయోత్సవ వేడుకకు హాజరైన ప్రత్తిపాటి 100 ట్రాక్టర్లతో చేపట్టిన ర్యాలీలో స్వయంగా ట్రాక్టర్ నడిపి రైతుల్ని ఉత్సాహపరిచారు. అనంతరం అన్నదాతలతో కలిసి ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలకు ధాన్యంతో అభిషేకం చేసిన అనంతరం ప్రత్తిపాటి గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావంలోనే రైతు కష్టానికి చిహ్నమైన నాగలి ఉందని, స్వర్గీయ ఎన్టీఆర్ రైతులకష్టాన్ని గుర్తించిన నాయకుడు కాబట్టే.. తన పాలనలో రైతాంగానికి ఎంతో మేలుచేశారని ప్రత్తిపాటి చెప్పారు. ఇన్ పుట్ సబ్సిడీలు, ఉచిత విద్యుత్ అందించిన ఎన్టీఆర్ రైతులకు అన్నివేళలా అండగా నిలిచారని చెప్పారు.

**రైతుల్ని ఆదుకోవడంలో చంద్రబాబు చేతికి ఎముక లేదు**

చంద్రబాబు పాలన నిజంగా రైతులకు స్వర్ణయుగమన్న ప్రత్తిపాటి.. రైతులు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేనప్పుడు ముఖ్యమంత్రి ఎన్నో సందర్భాల్లో ప్రభుత్వం ద్వారా కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకున్నారన్నారు. తాజాగా మార్క్ ఫెడ్ ద్వారా పొగాకుకొనుగోళ్లు జరిపించిన చంద్రబాబు, రైతులు నష్టపోకుండా అన్నిచర్యలు తీసుకున్నారన్నారు. గత ప్రభుత్వం బకాయిపెట్టిన ధాన్యం కొనుగోళ్ల సొమ్ము రూ.1674కోట్లను చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే రైతులకు చెల్లించారన్నారు. పొగాకు కొనుగోళ్లతో పాటు మామిడి, మిర్చి, కోకో, టమాటా ఉత్పత్తుల్ని ప్రభుత్వమే కొని రైతుల్ని ఆదుకుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక సమస్యలున్నప్పటికీ రైతులకు అందించే సాయం విషయంలో మాత్రం చంద్రబాబు చేతికి ఎముక లేకుండా వ్యవహరిస్తున్నారని ప్రత్తిపాటి కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ జయరామిరెడ్డి, టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శిగుర్రంనాగపూర్ణచంద్రరావు,మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు జువ్వాజి మదన్ మోహన్, యడ్లపాడు మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు,సొసైటీ ప్రెసిడెంట్ లు కోడె హనుమంతరావు, నల్లమోతు హరిబాబు, పెంటేల శేషయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జాకోబ్ రాజు, రైతు సోదరులు, మహిళ రైతులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికీ చదవడం, రాయడం నేర్పించండి

**- జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు**



**నరసరావుపేట ఆగస్టు 11 (లక్ష్యం న్యూస్) :** నరసరావు పేట జాతీయ నూతన విద్యా విధానం ప్రకారం ప్రతి విద్యార్థికి రాయడం, చదవడం, ప్రాథమిక గణితం నేర్పించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబ్ ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని జాషువా సమావేశ మందిరంలో వికసిత్ భారత్ కోసం మానవ వనరుల అభివృద్ధి (పాఠశాల విద్య - భవిష్యత్తుకు పునాది) కార్యక్రమంపై జిల్లా స్థాయి వర్క్ షాప్ నిర్వహించారు.

ఉపాధ్యాయులు సిలబస్ పూర్తి చేయాలనే ఆలోచనతో విద్యార్థులకు ప్రాథమిక అంశాలను నేర్పించడం నిర్లక్ష్యం చేయొద్దన్నారు. నాణ్యమైన విద్య, విలువలతో కూడిన విద్య నేర్పిస్తూ సామాజిక మీడియా ప్రభావం విద్యార్థుల మీద పడకుండా చూడాలన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. వర్క్ షాపులో విద్యార్థులను రేపటి మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సలహాలను ఉపాధ్యాయులు, ఎంఈవోలు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులనుంచి స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో జ్యోతి బసు, డీఈవో చంద్రకళ, డిఎంహెచ్వో రవి, డిప్యూటీ డీఈవోలు సుబానీ, యేసుబాబు, ఎంఈవోలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్.

- ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు, మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 90 ఫిర్యాదులు అందాయి




**నరసరావుపేట ఆగస్టు 11 (లక్ష్యం న్యూస్) :** గురజాల మండలం మాదుగుల గ్రామానికి చెందిన ఉన్నం వెంకట్రావు ను ముప్పాళ్ళ మండలం మాదల గ్రామానికి చెందిన రావిపాటి మధుబాబు అను అతను యూకే వెళ్ళటానికి వీసా ఇప్పిస్తానని చెప్పి నమ్మబలికి మార్చి 2022 వ సంవత్సరంలో దఫాల వారీగా అతని ఎకౌంటుకు మరియు అతని భార్య ఎకౌంటుకు 12,50,000/- రూపాయలు తీసుకున్నట్లు, ఈ విషయం గురించి గత మూడు సంవత్సరాల నుండి అడుగుతుండగా ఎటువంటి సమాధానం చెప్పకుండా ఇబ్బంది పెడుతున్నందుకుగాను ఫిర్యాదిని మోసం చేసిన రావిపాటి మధుబాబు మీద విచారణ జరిపి తగిన న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. మాచర్ల పట్టణం కృష్ణ బలిజ కాలనీకి చెందిన ఘంటా సుజాత అను ఆమెకు ఒక కుమారుడు, ఒక కుమార్తె సంతానం కలిగినట్లు, వారు ప్రస్తుతం వివాహాలు చేసుకుని వేరే చోట్ల ఉంటున్నట్లు, అయితే ఫిర్యాది కి 2023వ సంవత్సరంలో గర్భసంచి ఆపరేషన్ చేయించుకున్నందుకు గాను నిత్యం మందుల వాడకం ఇంజక్షన్ లు చేయించుకోవడానికి ఫిర్యాది బజార్లో ఉండే తంగెళ్ల వెంకటేశ్వర రాజు అను ఆర్ఎంపి వైద్యుడు వైద్య సహాయం చేస్తున్నట్లు, ఈ క్రమంలో అతని కుమారుడు ఎంబీబీఎస్ వైద్య కోర్సు చేస్తున్న క్రమంలో అవసరమైన సొమ్ము నిమిత్తం ఫిర్యాదిని అడుగగా నగదు లేదని ఫిర్యాది చెప్పగా ఒంటిమీద బంగారు నగలు ఇస్తే వాటిని మరలా ఇస్తానని చెప్పి 59 గ్రాముల బంగారాన్ని తంగెళ్ల వెంకటేశ్వర రాజు తీసుకున్నట్లు, ఒక సంవత్సరం కాలంలో తిరిగి ఇస్తానని పెద్దల సమక్షంలో అగ్రిమెంటు రాసి ఇవ్వగా 2025 మార్చి నెలలో ఫిర్యాది పెద్ద మనుషుల సమక్షంలో బంగారు నగలు అడగగా ఆగస్టు మొదటి వారంలో ఇస్తానని వాయిదా వేసినట్లు, అతనిని ఫోన్లో సంప్రదిస్తే సరిగా సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యంగా మాట్లాడుతూ దుర్భాషలాడుతున్నట్లు ఎక్కువగా మాట్లాడితే నీ అంతు చూస్తానని బెదిరిస్తున్నందుకు గాను ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. కారంపూడి మండలం పెద్ద కొదమగుండ్ల గ్రామానికి చెందిన చింతా శ్రీనివాసరావు అనే వ్యక్తి నరసరావుపేట మండల పరిధిలోని ఇస్సపాలెం శివారులో "%==% ఇన్ఫ్రా డెవలపర్స్" నందు ది.14.02.2024 వ తేదీన ప్లాట్ నెంబర్ :176, 8 సెంట్ల స్థలమును 25,00,000/- రూపాయలకు కొనుగోలు చేసినట్లు విడతల వారీగా 11,00,000/- రూపాయలు చెల్లించి ఒక నెల %జువీ×% కట్టలేని కారణంగా సదరు సంస్థ వారు అగ్రిమెంట్ ను రద్దు చేసినట్లు, అంతట చెల్లించిన 11 లక్షల రూపాయలు అడుగగా డబ్బులు ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నందుకుగాను సదరు సంస్థపై చర్యలు తీసుకొని డబ్బులు ఇప్పించవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది . ఎడ్లపాడు గ్రామానికి చెందిన కొప్పుల శామ్యూల్ అను అతనికి తాడికొండ మండలం దామరపల్లి గ్రామంలో కు చెందిన దాసరి అనూష ద్వారా గుంటూరు లోని న్యూ ఎస్ కే యం మేనేజ్మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్రి పార్వతి నాగ శ్రీదేవి అను ఆమె ద్వారా ప్రభుత్వ మరియు బ్యాంకుల నందు ఉద్యోగాలు ఏర్పాటు చేస్తారని తెలిసి ది.02.12.2024 వ తేదీన ఫిర్యాది మరియు అతని తండ్రి దాసరి అనూష వద్దకు వెళ్లి ఉద్యోగం గురించి విచారించగా ఆమె పైన తెలిపిన సంస్థ డైరెక్టర్ అయిన కర్రి పార్వతి నాగ శ్రీదేవి వద్దకు తీసుకొని వెళ్ళినట్లు, మా చెడ్డ దాసరి అనూష సంస్థ డైరెక్టర్ కు నన్ను పరిచయం చేసి ఆమె స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందు ఉన్నతాధికారులు ఆమెకి తెలుసు అని బ్యాంకు నందు అటెండర్ ఉద్యోగం ఇప్పిస్తానని అందుకుగాను 10 లక్షల రూపాయల వరకు ఖర్చవుతుంది అని మాయమాటలు చెప్పి అడ్వాన్సు గా మూడు లక్షల రూపాయలు మిగిలిన ఏడు లక్షల రూపాయలు నియామక పత్రం ఇచ్చే సమయంలో ఇవ్వాలని చెప్పి నమ్మించినట్లు తదుపరి 06.12.2024 వ తేదీన పార్వతి నాగ శ్రీదేవి మరియు దాసరి అనూష లు ఎడ్లపాడు లోని ఫిర్యాది ఇంటికి వచ్చి అడ్వాన్స్ డబ్బులు మూడు లక్షల రూపాయలు తీసుకొని వెళ్ళినట్లు, తరువాత ది.10.12.2024 వ తేదీన ఫిర్యాది పేరు మీద %వాదీ×% వారి ఆఫర్ లెటర్ ను ఇచ్చి ది.26.12.2024 న సర్టిఫికెట్ లు పరిశీలిస్తారని చెప్పినట్లు,తరువాత ది.29.01.2025 వ తేదీన బ్యాంకు నందు జాయిన్ అవుటకు మెయిల్ పంపించినట్లు ఫిర్యాదు బ్యాంకుకు వెళ్లి విచారించక నియామక పత్రం మరియు కూడా నకిలీ కానీ తేలినట్లు అంతటా మోసపోయిన ఫిర్యాది గుంటూరులోనే సంస్థ డైరెక్టర్ పార్వతీ నాగశ్రీ దేవి దాసరి అనూష లను అడగగా ఈ విషయం గురించి బయటకు చెప్పినట్లయితే ఫిర్యాదు మీద కేసులు పెడతామని బెదిరిస్తున్నందుకు గాను ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది వినుకొండ పట్టణానికి చెందినటువంటి తామంద్రు శ్రీనివాసరావు,50సంవత్సరాలు, అను అతను మిక్సీలు ఫ్యాన్లు రిపేరు చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు, ఇతనికి ఒక కుమార్తె కుమారుడు సంతానం కాగా ఈ మధ్యకాలంలో సుమారు రెండు సంవత్సరాల క్రితం ఫిర్యాది భార్య చనిపోయినట్లు, ఫిర్యాది కుమారుడు అయిన పూర్ణచంద్రరావు కు డైమండ్ టవర్స్ నందు 202 ప్లాట్ కొరకు 30 లక్షల రూపాయలు మరియు 10 లక్షలు ఖరీదు చేసే బంగారం 25 లక్షల నగదు అప్పజెప్పినట్లు, అయినప్పటికీ ఫిర్యాది కుమారుడు సుమారు రెండు సంవత్సరముల నుండి వేధింపులకు గురి చేస్తూ పోషించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నందుకుగాను న్యాయం చేయవలసిందిగా ఫిర్యాది ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహయ సహకారాలు అందించారు.

అదే విధంగా దూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారుల కొరకు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ పిజిఆర్ఎస్ నందు ఎస్పీ తో పాటు అడ్మిన్ ఎస్పీ జె.వి.సంతోష్, క్రైమ్ అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి, మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్పి ఎం.వెంకటరమణ పాల్గొన్నారు.

# కిడ్నీ రోగి రవిబాబు సబ్ కలెక్టర్‌కు ఆర్థిక సాయం కోసం అర్జీ



**కొల్లిపర ఆగస్టు 11 (లక్ష్యం న్యూస్) :** మండలంలోని వల్లభాపురం గ్రామానికి చెందిన రవిబాబు అనే కిడ్నీ సమస్య బాధపడుతూ సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ సమర్పించాడు. గత కొన్నేళ్లుగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్న తాను, ట్రాన్స్ ప్లాంటేషన్ కోసం ఆర్థిక సహాయం అందించి ప్రాణాలు కాపాడాలని వేడుకున్నాడు. డయాలసిస్ చేయించుకోవటానికి తనకున్న కొద్దిపాటి పొలాన్ని అమ్మి వేసినట్లు, ఇకపై డయాలసిస్ చేయించుకోవడానికి దాతలు సహాయం అవసరం అని తన అర్జీలో పేర్కొన్నాడు. ఈ అర్జీతో రవిబాబు ఆవేదన అందరినీ కదిలించింది.

# శనీశ్వరుడి ప్రత్యేకతలు



హిందూ సంస్కృతీ, సంప్రదాయాలలో శనిగ్రహానికి విశిష్టమైన ప్రాధాన్యత వుంది. కాలమానప్రకారం చంద్రడు పక్షంలోని పదమూడవ రోజును త్రయోదశి అని అంటారు. ఇది సంవత్సరంలో పన్నెండుసార్లు వస్తుంది. ఇందులో కొన్నింటికి హిందూ ధర్మంలో ప్రత్యేక విశిష్టత వుంది. శనికి త్రయోదశి అంటే చాలా ఇష్టం. అందుకే శనివారంనాడే శనిగ్రహానికి పూజలు నిర్వహిస్తారు. ఏ త్రయోదశి అయితే శనివారంరోజు సంభవిస్తుందో.. ఆరోజున శని విగ్రహాన్ని "శనీశ్వరుడి"గా పిలుచుకుంటారు. ఇటువంటి సమయంలో శని మానవులు కోరుయన్న యోగాలను అందించి, మూడు దోషాలను దూరం చేస్తాడని ప్రజలు విశ్వసిస్తారు. మొత్తం నవగ్రహాలకు ఈ శనీశ్వరుడు అధిపతి. పురాణాలప్రకారం త్రయోదశినాడు శనైశ్చరుని భక్తితో ఆరాధించిన వారికి ఎటువంటి అవాంతరాలు కలగుండా.. వారికి శుభం జరుగుతుందని తెలిపి వుంది. భూమి సూర్యుని చుట్టూ తిరగడానికి 24 గంటలు పడుతుంది. అదే శనిగ్రహం సూర్యుని చుట్టూ తిరగడానికి ఏకంగా 30 సంవత్సరాల కాలం పడుతుంది. అందుకే శనిగ్రమాన్ని "మందుడు" అని మహర్షులు పేరు పెట్టారు. అంతేకాదు... శనిగ్రహుడు జీవరాసులను సత్యమార్గంలో నడిపించడానికి అవతరించాడని కూడా వారు పేర్కొంటున్నారు. సాధారణంగా చాలామంది శని పేరు వినగానే అందరూ భయపడిపోతారు. ఆందోళనలకు గురి అవుతుంటారు. అయితే ఆయన్ని భక్తితో శ్రద్ధగా కొలిస్తే.. సకలఐశ్వర్యాలతోపాటు శుభాలను ప్రసాదిస్తాడని నమ్ముతారు. శనివారం - త్రియోదశినాడు నల్లటి దుస్తులు ధరించి, శనిస్వామికి నువ్వులనూనెతో అభిషేకం చేయిస్తే సంతోషిస్తాడని భక్తులు నమ్ముతుంటారు.

మందపల్లి మందుడు :తూర్పుగోదావరి జిల్లాలోని కొత్తపేట మండలంలో మందపల్లి అనే గ్రామం వుంది. ఈ గ్రామంలోనే ప్రాచీనమైన శనీశ్వరాలయం వుంది. ఈ ఆలయానికి దగ్గరలోనే ధండిచి మహర్షి ఆలయం కూడా వుంది. పురాణాల ప్రకారం.. ధండిచి మహర్షి అసురులను చంపడానికి ఇంద్రుడికి తన వెన్నుముకను దానంగా ఇచ్చాడు. మందపల్లి శనీశ్వర స్వామి ఇతర ఆలయాలకు కాస్తంత భిన్నం. శత్రు, రోగ, రుణ బాధల నుంచి విముక్తి కోసం వేలాదిమంది భక్తులు వస్తుంటారు. జాతక చక్రంలో శనితో సమస్యలున్నవారు కూడా వస్తుంటారు.పూర్వం అశ్వత్థ్, పిప్పలాదులనే రాక్షసులు ఈ ప్రాంతంలో తపస్సు చేసుకునే మునులను సంహరించి వారిని భక్షించేవారట. అప్పుడు వారంతా వెళ్లి అక్కడే పరమేశ్వరుని తపస్సులో ఉన్న శనీశ్వరునితో మొరపెట్టుకున్నారట. వారి ఆవేదనలను విన్న శనీశ్వరుడు ఆ రాక్షసులను హతమార్చాడు. అసుర సంహారం వల్ల కలిగిన బ్రహ్మహత్యాపాతకాన్ని నివారించుకునేందుకు మందపల్లిలో శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజలు చేశాడట. అప్పట్నుంచి ఆ ఆలయం శన్కెశ్చర క్షేత్రంగా పేరుపొందింది. అర్ధాష్టమశనితోనూ బాధపడేవారు ఈ స్వామికి తైలాభిషేకం జరిపిస్తే అవన్నీ తొలగిపోతాయని ప్రతీతి. ఇటీవలే కర్ణాటకలోని ఉడుపిలో దేశంలోనే అతిపెద్దదైన శనీశ్వరుడి విగ్రహాన్ని (23 అడుగులు) ఆవిష్కరించారు.



# వ్యతిరేకతల నివారణకు క్రీం బగళాయై నమః

పీతాంబరాం తాం ద్విభుజాం త్రినేత్రాం గాత్రగోజ్జ్వలా శిలా ముద్గర హస్తాం చ స్మరేత్తాం బగళాముఖీమ్"జిహ్వాగ్రమాదాయ కరేణ దేవీం వామేన శత్రూన్ పరిపీడయంతీం గదాభిఘాతేన చ దక్షిణేన పీతాంబరాఢ్యాం ద్విభుజాం భజామి"మన చుట్టూ ఉండే ప్రకృతికి సంబంధించిన ఎండ, వాన, చలి వంటి ప్రతికూలతలను తట్టుకోవడానికి మనం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటాం. సాధారణంగా మనం తట్టుకునే శక్తి ఉన్నంత వరకు ఏ అంశమైనా ప్రతికూలత కాదు. మన శరీరం, మనస్సులు తట్టుకోలేనప్పుడు మాత్రమే దానిని 'ప్రతికూలత' అంటాం. ఇవి మన చుట్టూ వుండే వ్యక్తులలో, వాతావరణంలోనే కాకుండా మనలో కామ క్రోధాదుల రూపంలోనూ ఉండవచ్చు. మనలోనూ, మనతోనూ వుండే విరోధుల, వ్యతిరేకతలను మనం నిత్యం అధిగమిస్తుండాల్సి వస్తుంది. అదే విధంగా మాత్సర్యం, ఈర్ష్యాది గుణాలవల్ల మనం పొందే సుఖసంతోషాలు మనం పొందలేకుండా పోయే అవకాశం ఉంది. వాటిని మళ్లీ సాధించుకుంటూ ఉండాలి. మన మనస్సైనా, ఇతరులైనా అనవ సరంగా మాట్లాడటం వల్ల వచ్చే సమస్యలను అధిగమించడానికి కూడా మనం ప్రయత్నిస్తూ ఉండాలి. మానవ మాత్రమైన ప్రయత్నాలన్నీ ఒక స్థాయి దాటిన తర్వాత పనికిరావు. అవతలి వారి వ్యతిరేకతల స్థితి తీవ్రంగా ఉంటున్నప్పుడు మనం శక్తిపైన ఆధారపడక తప్పదు. ఆ శక్తులు అనేక రూపాలలో ఉన్నప్పటికీ వ్యతిరేకతలను నివారించగలిగే ప్రత్యేక శక్తి కలిగిన అమ్మవారు 'బగళాముఖీ దేవి'. ఈ అమ్మవారి స్తోత్రాదులు శ్రద్ధతో ప్రతిరోజూ కదలకుండా కూర్చుని నియమబద్ధంగా పఠిస్తే మనలో, మనతో వున్న వ్యతిరేక ప్రభావాలు పోతాయి. మన మాటకు విలువ పెరుగుతుంది. వాక్కును నియమించే శక్తికూడా వస్తుంది. మనం తట్టుకోలేని వ్యతిరేకతలు మనకు వస్తున్న సందర్భంలో మనం ఈ అమ్మవారిని ప్రతిరోజూ ఒక గంటసేపు నియమబద్ధంగా ప్రార్థించడం వల్ల మేలు కలుగుతుంది. 'క్రీం బగళాయై నమః' అనే మంత్రాన్ని అవసరానుకూలంగా, శ్రద్ధాభక్తులతో జపిస్తే మన చుట్టూ అనవసరంగా మాట్లాడేవారు దూరమవుతారు. మన మాటకు, చేష్టకుకూడా ప్రత్యేక శక్తి ఏర్పడుతుంది. ధర్మబద్ధమైన మన జీవన యానానికి అనుకూలతలు ఏర్పడి, కాలం సుగమం అవుతుంది.

# హడావుడిగా స్నానం చేయడం సరైంది కాదు!



ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రతిఒక్కరికి స్నానం ఎలా చేయాలోనన్న విషయం అస్సలు తెలియదు. హడావుడిగా బాత్‌రూమ్‌లోకి వెళ్లడం, అలా నాలుగు మగ్గులు ఒంటి మీద నీళ్లు చల్లుకుని స్నానం అయ్యిందనిపించుకుని పనులకు బయలుదేరడం.. ఇలా చాలామంది చేస్తుంటారు. మరికొంత మంది అసలు మొత్తం శరీరం తడవకుండానే స్నానం అయిపోయిందనిపిస్తుంటారు. అయితే.. ఈ విధంగా స్నానం ఆచరించడం ఏమాత్రం సరైంది కాదని జ్యోతిష్య నిపుణులు చెబుతున్నారు. స్నానం ఆచరించుటకు సరైన విధి వుంది. దాని ప్రకారం నడుచుకుంటేనే స్నానం ఆచరించినట్లవుతుంది. దీని గురించి తెలుసుకోవడం కంటే.. మరో విషయాన్ని తెలుసుకోవాల్సి వుంది. స్నానాలు పలురకాలుగా వుంటాయి. అవేమిటంటే.. సముద్రస్నానం : స్నానాలన్నింటిలో ఇది ఎంతో శ్రేష్టమైంది. ఎందుకంటే ఆ నీటిలో ఉప్పు ఉంటుంది. ఉప్పు వలన శరీరంలోని మలినాలు పూర్తిగా నశించి.. శుభ్రం అవుతారు. అప్పుడు ఎంతో హాయిగా అనుభూతి పొందుతారు. నదీ స్నానం : సముద్ర స్నానం తర్వాత ఉత్తమమైంది నదీ స్నానం. ఉదయాన్నే నదీ స్నానం చేయటం వలన చర్మరోగాలు దరిచేరవు. నదులు కొండలూ, కోనలు, చెట్లూ అడవుల గుండా ప్రవహించడం వలన వాటిలో ఎన్నోఔషధ విలువలు చేరుతాయి. అందకే నదీ స్నానం ఆరోగ్యదాయకం అని చెప్తారు. పుష్కర స్నానం : పుష్కర సమయంలో స్నానం చేయడం వలన స్త్రీ, పురుషుల చేత పుట్టినప్పటి నుంచీ చేయబడిన పాపం తొలిగిపోతుంది అని నమ్మకం. ఆ సమయంలో మనమే కాదు, ముక్కోటి దేవతలు నదిలో స్నానం ఆచరించి తరిస్తారని భక్తుల విశ్వాసం.
ఇంట్లో స్నానం : పుష్కరస్నానం తర్వాత వచ్చేది ఇంట్లో చేసే స్నానం. ఎక్కువ వేడిగానీ, బాగా చల్లగా ఉన్న నీటితో గానీ స్నానం చేయకూడదు. గోరువెచ్చటి నీటితో స్నానం చేయటం వలన శరీరానికి హాయి చేకూరుతుంది. రోగులు, చిన్నపిల్లలు దీనికి మినహాయింపు. హడావుడిగా కాకుండా ఒక పద్ధతిలో స్నానం ఆచరించాల్సి వుంటుంది.స్నానం చేయటం అనేది ఒక విధి మాత్రమే అనుకుని ముగించుట కన్నా అది ఒక భోగంలా సంతృప్తిగా అనుభవించుట నేర్చుకోవాలి. అందుకే ఆనాడు స్నానఘట్టాలు, స్నాన గదులకు మన వారు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి వుంటారు.

# ఇచ్చేది, ఇప్పించేదీ భగవంతుడే!

పూజలు, వ్రతాలు, నోములు, దానాలు వంటి పుణ్యకార్యాలు ఏవి చేసినా కర్త ఏదో ఫలాన్ని ఆశించడం సర్వసాధారణం. కోర్కెలు లేకుండా ఎవ్వరూ సాధారణంగా పుణ్యకార్యాలు చేయరు. ఎవరైనా నిష్కామంగా అవి చేస్తున్నారంటే నిజంగానే వాళ్లు 'భగవద్విజ్ఞానం' పూర్తిగా అర్థమైనవారని తెలుసుకోవాలి. అటువంటివారు చాలా అరుదు. కోర్కెల కోసం పూజా వ్రతాదులు చేసేవారికి తాము పూజిస్తున్నది దేవతలనో, భగవంతుడినో కూడా తెలియని స్థితి ఉంటుందంటే పొరపాటు కాదు. 'ఎవరిని పూజించినా ఆ పరమేశ్వరునికే చేరుతుంది. అందరూ ఒక్కటే. అన్ని మార్గాలూ చివరికి మనలను చేర్చేది ఒకే గమ్యానికి..' ఇటువంటి మాటలు ఈ విషయాన్నే నిరూపిస్తాయి. 'భగవద్గీత'లో శ్రీకృష్ణ భగవానుడు 'దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి' (7-23) అన్న అసలు రహస్యం చెప్పారు. అంటే, 'దేవతలను పూజించేవారు దేవతాలోకాలకు వెళతారు. కానీ, నా భక్తులు నాదైన పరమలోకానికి చేరుకుంటారు' అన్నారాయన. 'అల్పబుద్ధి కలిగిన మానవులే దేవతలను పూజిస్తారు. కానీ, ఆ దేవతలు ఇచ్చే ఫలాలు పరిమితమైనవి, తాత్కాలికమైనవి' అన్న పలుకులు స్వయాన ఆ దేవదేవునివే అంటే మనందరం తప్పక విశ్వసించాలి.
'దేవతారాధకులది అల్పబుద్ధి' అని శ్రీకృష్ణుడు ఎందుకన్నట్టు? నానారకాల దేవతలను పూజించేవారంతా ఎంతో శ్రద్ధతో, ఏకాగ్రతతో, తపస్సుతోనే తమలోని భక్తిని చాటుతుంటారు. దృఢదీక్షలూ చేపడుతుంటారు. వారి భక్తికి, ఉపాసనకు తగ్గట్లుగానే కోర్కెలు సైతం తీరుతూనే ఉంటాయి. దానితో ఆ దేవతల పట్ల వారిలోని శ్రద్ధ మరింత పెరుగుతుంది. కానీ, ఇక్కడ మనం గ్రహించవలసిన సత్యమొకటున్నది. దానినే శ్రీకృష్ణ భగవానుడు వెల్లడించాడు.'ఎవరేని ఒకానొక దేవతను పూజించగోరగానే నేనే వారి శ్రద్ధను సుస్థిర పరుస్తాను. అలా వారు ఆ దేవతకు అంకితమయ్యేటట్లు చేస్తాను (7-21)'. 'ఇంతటి శ్రద్ధతో వారు ఒక ప్రత్యేకమైన దేవతను పూజించి తమ కోర్కెలను ఈడేర్చుకుంటారు. కానీ, నిజానికి ఆ వరాలన్నీ కేవలం నా ద్వారానే ఇవ్వబడతాయి (7-22)'. చాలామంది ఈ వాస్తవాన్ని తెలుసుకోలేకపోతున్నారు. అందుకే, వారిని 'అల్పబుద్ధి పరులు'గా దేవదేవుడు 'భగవద్గీత'లో అభివర్ణించాడు. పిల్లలు అమ్మను డబ్బు అడిగితే 'నాన్న ఇచ్చిన డబ్బునే' ఆమె వారికిచ్చినట్టు. ఇదీ అలాంటిదే. తనకు 'అమ్మనే డబ్బు ఇస్తున్నదన్న' అమాయకత్వం ఆ పిల్లలది. కానీ, ఎప్పుడైతే వారు జ్ఞానవంతులవుతారో అప్పుడు నాన్నకు ఆధీనులవుతారు. నాన్న నుంచే నేరుగా అన్నీ పొందుతారు. అయినా, ఆ వేళలోనూ అమ్మపట్ల అనురాగంతో, గౌరవంతోనే ఆ పెరిగిన పిల్లలుంటారు. (ఈ రోజుల్లో ఆడవారూ సంపాదిస్తున్నారు అదే వేరే విషయం). అనేకమంది భక్తుల నైజం ఇలానే ఉంటుంది. వారు అందరు దేవతలను ఆరాధించినా పూజించేది భగవంతుడినే. భగవంతుడు- దేవతల సంబంధం గురించిన ఈ విషయాన్ని తెలుసుకోగలగడమే ఇక్కడ ముఖ్యం. ఫలితంగా మనలోని అల్పబుద్ధిని అధిగమించవచ్చు.

నిత్యోనిత్యానాం చేతనశ్చేతనానాం
ఏకో బహూనాం యో విదధాతి కామాన్



– కఠోపనిషత్ (2.2.13)

జీవులందరు నిత్యులే. వారిలో మానవులు, దేవతలు కూడా వస్తారు. వారంతా చైతన్యపూర్ణులే. అయితే, నిత్యులలో పరమనిత్యుడు, చైతన్యులలో పరమ చైతన్యపూర్ణుడు భగవంతుడే. ఆతడు మాత్రం ఒక్కడే. మిగిలినవారంతా అనంతసంఖ్యలో ఉంటారు. ఆ ఒక్క భగవంతుడే మిగిలిన అందరి అభీష్టాల (కోరికలు)ను తీరుస్తుంటాడు. నిజానికి సర్వుల సకల అభీష్టాలను తీర్చేది, తీర్చగలిగేది దేవదేవుడైన భగవంతుడు మాత్రమే. ఆయన ఇచ్చిన వాటినే దేవతలు తమ చేతుల మీదుగా భక్తులకు ఇస్తుంటారు. ఇటువంటి 'పరమాద్భుత కర్మలు' చేసే భగవంతుడిని తెలుసుకోవాలంటే 'భగవద్గీత'ను ఆశ్రయించవలసిందే. అప్పుడు 'భగవద్విజ్ఞానం'తో కూడిన భగవదాశ్రయం మనకు లభిస్తుంది. ఫలితంగా ఇహపరాలలో సమస్తాభీష్టాలూ నెరవేరుతాయి.

# హరే రామ హరే రామ- రామ రామ హరే హరే ?



'బ్రహ్మాండ పురాణం'లోని ఈ 'మహామంత్రం'తో కూడిన బృహత్ 'జపయజ్ఞం'లో భక్తులు అధికసంఖ్యలో భాగస్వాములు కావాల్సిందిగా ఒడిశా జగన్నాథపురి స్వామి చిన్మయ కృష్ణదాస ఇటీవల పిలుపు నిచ్చారు. ఈ మంత్రం గొప్పతనం పై పురాణంలో ఎంతో వివరంగా ఉన్నట్టు ఆయన చెప్పారు. '1000 విష్ణు నామాలూ 1 రామ నామం, 3 రామ నామాలూ 1 కృష్ణనామం. ఈ 'మహామంత్రం'లో కృష్ణుని నామం 4 మార్లు వుంది. కనుక, 4 కృష్ణ నామాలూ 12 రామ నామాలు. అలాగే, ఇందులో రామ నామం కూడా 4 మార్లు వున్నందున, 12ంశ 16 రామ నామాలూ 1 'మహామంత్రం'. ఒక రామ నామం వెయ్యి విష్ణు నామాలకు సమానం కాబట్టి, 16 రామ నామాలూ 16,000 విష్ణు నామాలు. ఈ లెక్కన, 1 మాల (108 పూసలూ 16,000 %ఇ% 108 17,28,000 విష్ణు నామాలు. 16 మాలలూ 17,28,000%ఇ% 16 2,76,48,000 విష్ణు నామాలు.'మంత్రాలన్నిటిలోకీ రాజువంటిది ఈ మహామంత్రం. అందువల్లే, కలియుగంలో మానవులకు మోక్షాన్ని చేకూర్చే అత్యంత శక్తివంతమైన మంత్రంగా దీనినే శాస్త్రాలు పేర్కొన్నాయి' అని కృష్ణదాస తెలిపారు. ఈ జపయజ్ఞంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, ఎవరికి వారు తమ శక్తి కొలది 'హరే కృష్ణ' మంత్రాన్ని జపించాలని ఆయన చెప్పారు. 'ప్రతి రోజూ కనీసం 10 నిమిషాలపాటు మంత్రాన్ని జపించవలసిందిగా ఆయన సూచించారు. 2021 ఏప్రిల్ 21 శ్రీరామనవమి వరకు అంతా కలిసి 108 కోట్లమేర జపయజ్ఞంలో భాగస్వాములను చేసేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ జపయజ్ఞంలో పాల్గొనాలను కొనేవారు తత్సంబంధ 'జప క్లబ్' గ్రూప్‌లో చేరవలసి వుంటుంది. ఈ జప ప్రభావం వల్ల కరోనా మహమ్మారి నుంచి విముక్తి మనకు లభించగలదని కూడా కృష్ణదాస విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచంలోని ఎక్కడివారైనా ఈ జపయజ్ఞం బృందంలో చేరవచ్చు. వాట్సాప్ నంబర్: 89197 17982. లింక్స్: ,

# కర్మ ఫలితమే అదృష్టం

"మనం జీవితంలో ఆచరించే కర్మను బట్టే మన అదృష్టం ఆధారపడి ఉంటుంది. ఇదే జీవిత రహస్యం. అందుకే ఎవరి అదృష్టం వారి చేతల ద్వారానే నిర్ణయించబడుతుంది కానీ మరేది కాదు" అంటారు మహాత్మా కబీరు. శక్తి వంచన లేకుండా చేసే కృషి వల్లే అదృష్టం కలుగుతుందనేది కబీరు అభిప్రాయం. కష్టేఫలే, కృషితో నాస్తి దుర్భిక్షం అని మన పెద్దలు చెప్పిందీ ఇదే.మనిషి జీవితం ఎన్నెన్నో మలుపులు తిరుగుతుంటుంది. ప్రతి మలుపూ ఏదో ఒక ప్రభావాన్ని చూపుతుంది. మనం చేసే మంచి పనులు మన అదృష్టాన్ని నిర్ణయిస్తాయని కొందరంటే మనం గతంలో చేసుకున్న దాన్ని బట్టే ఈ స్థితి అని మరికొందరంటారు. విష్ణుమూర్తి ఈ భూమ్మీద రామునిగా అవతరించి.. తనకు ఎదురైన కష్టాలను సహనంతో ఎదుర్కొని, నిరంతరం సత్కర్మలను ఆచరించి పురుషోత్తముడయ్యాడు. శ్రీకృష్ణుడు కూడా.. అదృష్టం కోసం ముక్కుమూసుకుని తపస్సు చేయాలని చెప్పలేదు. పూజలు, వ్రతాలు, ఉపవాసాలు చేయాలని బోధించలేదు. సంసారం దుఃఖసాగరమని నిరాశపడకుండా మనిషి సహజ స్వభావమైన కర్మ చేయాలని, ఆ చేసేదేదో మంచి కర్మ చేయాలని అర్జునికి బోధిస్తాడు. అంటే మంచి పనులే మనిషికి అదృష్టాన్ని తెచ్చిపెడుతూ మనిషి సుఖసంతోషాలతో జీవించే అవకాశం కల్పిస్తుందని పరమాత్ముని బోధనసారం."మనిషి నిస్వార్థంతో చేసే మంచి పనుల వల్లే మంచి ఫలితం సిద్ధిస్తుంది. సిద్ధాంతాలు, మతాచారాలకు అతీతంగా.. అనుక్షణం స్వార్థ రహితమైన కర్మను ఆచరించడమే ప్రతి మనిషి పరమావధి. అలా చేయడంవల్ల ఒనగూరే ఫలితాలెన్నో!" అన్నారు స్వామి వివేకానంద. ఒక్కొక్కప్పుడు మంచి పనులతో మనిషి కష్టాలెదుర్కొనే పరిస్థితి రావచ్చు. అలాంటి సందర్భాల్లో ధైర్యంగా వాటిని ఎదుర్కొంటే అంతిమంగా మంచి ఫలితమే లభిస్తుంది.
సత్య హరిశ్చంద్రుడు తాను ఇచ్చిన మాటను నెరవేర్చడం కోసంఅష్టకష్టాలను భరించడమే గాక, భార్యాబిడ్డలను సైతం అమ్ముకున్నాడు. తాను కాటికాపరిగా మారాడు. ఎన్ని కష్టాలెదురైనా.. సత్యాన్ని విడువకుండా ప్రయత్నించి భగవత్ సాక్షాత్కారాన్ని పొందాడు. అదీ సత్కర్మల శక్తి.

# భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!



విదేశీ పంటలను కూడా భారతదేశంలో రైతులు విస్తారంగా సాగుచేస్తున్నారు. లాభాలు వచ్చే ఏపంటైనా సరే రైతులు తమకున్న కమతంలోనే సాగు చేస్తు దిగుబడులను పొందుతు మార్కెట్ లో లాభాలను చవిచూస్తున్నారు. ఇండోనేషియా, సింగపూర్ దేశాలకే పరిమితమైన చెకుర్మనీస్, ప్రస్తుతం భారత్‌లో కూడా సాగు చేస్తున్నారు.

దీన్ని శాశ్వత ఆకు కూరగా పిలుస్తారు. ఇది అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుని అధిక దిగుబడినిస్తుంది. దీనిలో అనేక పోషకాలు ఉండటంతో ఔషధాల తయారీతో కూడా దీనిని వాడుతున్నారు. ఈపంటను కేరళలలో పెంచుతున్నారు. దీనిని పెరటి మొక్కగా కూడా పెంచుతారు. కంటి సమస్యల నివారణకు, జ్వరం తగ్గడానికి దీనిని ఎక్కువగా వాడుతారు.

**ఒక్కో మొక్క రూ.25**

చెకుర్మనీస్ మొక్క విదేశాలలో బాగా విస్తరించింది. అంతేకాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని దేశ విదేశాలకు ఈమొక్క బాగా పాకింది. దీనిలో విటమిన్ %ఖ% ఎక్కువగా ఉంటటం వల్లన ఇది కంటి సమస్యలను నివారిస్తోంది. దీని ఆకులతో పశువుల మేతగాను, కోళ్లకు మేతగాను దీనిని వాడుతున్నారు. అంతేకాకుండా సలాడ్, సూప్ గా వాడుతున్నారు. చెకుర్మనీష్ మొక్క అన్ని రకాల నేలల్లో పెరుగుతుంది. ఇది కొంతవరకు నీడను తట్టుకోగలదు. కాండం కటింగ్ ద్వారా మరియు తాజా విత్తనాల ద్వారా కూడా వేస్తారు.

**వ్యవసాయంలో రక్షక పంటల ప్రాముఖ్యత.!**

ఈమొక్కలు వెంకటరామన్నగూడెం, హార్టీకల్చర్ రీసెర్చ్ స్టేషన్, డా. వై.యస్.ఆర్. హార్టీకల్చర్ యూనివర్సిటీలో అందుబాటులో ఉన్నాయి. ఒక్కో మొక్కను రూ. 25/-కు విక్రయిస్తున్నారు. వరుస నుండి వరస దూరం 30 సెం.మీ. మరియు మొక్క నుండి మొక్క మధ్య దూరం 10-15 సెం.మీ ఉండాలి. ఒక మొక్కకు వార్షిక దిగుబడి 3 కిలోల ఆకులు మరియు హెక్టారుకు 30 టన్నుల ఆకులను సంవత్సరంలో పండించవచ్చు.

## వేరుశనగ కాయలను నిల్వఉంచేటప్పుడు

# రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు.!



భారతదేశంలో పండించే ముఖ్యమైన నూనగింజల్లో వేరుశనగ ప్రధానమైనది. ప్రస్తుతం అనేక ప్రాంతాలలో వేరుశనగ కోతలు ప్రారంభమైనాయి. కొన్నిచోట్ల వేరుశనగ కోతలు పూర్తయ్యాయి. కోతలు పూర్తయిన తర్వాత సరైన జాగ్రత్తలు పాటిస్తేనే ఈవిత్తనాన్ని రాబోయే ఖరీఫ్ లో విత్తనం కోసం వాడుకోవచ్చు. లేదంటే విత్తనం పుచ్చు పట్టి పనికి రాకుండా పోతుంది.

ఈబాధల నుండి విముక్తి పొందాలంటే రైతులు వేరుశనగ కోతలు మొదలుకొని నిల్వ చేసేంతవరకు తగు జాగ్రత్తలు పాటించాలి. వేరుశెనగను 70- 80% మొక్కల ఆకులు, కొమ్మలు, పసుపు వర్ణంగా మారి, కాయ డొల్ల లోపలి భాగం నిలువుగా మారినప్పుడు కోయాలి. కోత సమయంలో నేలలో తగినంత తేమ ఉండాలి.

**కోత తర్వాత జాగ్రత్తలు**

కోసిన పంటను తగిన తేమ వచ్చేవరకు మొక్కనుండి కాయలు వేరు చేయుటకు ముందు ఎండబెట్టాలి. ఇది రెండు విధాలుగా చేయవచ్చు, కాయలు పైభాగానికి వచ్చినట్లు వేరుశనగ మొక్కలను చిన్న చిన్న కుప్పలుగా వేయాలి.

లేదా మొక్కలను కర్రలకు కట్టి కాయలు పక్కకు వచ్చేటట్లు చేసి ఎండబెట్టవచ్చు. కాయలలో ఎక్కువ తేమశాతం ఉండే ఎండలో ఆరబెట్టకుండా తేమని 7-8 శాతానికి తీసుకురావాలి. ఇందుకుగాను వేడి గాలిని వదిలి పరికరాన్ని ఉపయోగించడం వలన కాయలను ఎక్కువ ఎండలో ఎండబెట్టుకోకుండానే తేమను తగు శాతానికి తీసుకురావచ్చును. కాయలను కదిలిస్తే ఘళ్ళుమని శబ్దం వచ్చినప్పుడు కాయలు బాగా ఎండినట్లు అర్థం.

**వేరుశనగలో రసం పీల్చు పురుగుల సమగ్ర యాజమాన్యం.!**

కాయలు పూర్తిగా ఎండక ముందే వర్షం వస్తే, వర్షం ఆగిన తర్వాత కాయలు మరల ఎండబెట్టాలి. లేదంటే శిలింద్రం త్వరగా ఆశిస్తోంది. రబీ కాలంలో పీకేటప్పుడు వాతావరణ ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే ఎక్కువగా ఉంటుంది.

అలాంటప్పుడు కాయలను నేరుగా ఎండలో ఆరబెట్టకూడదు. నీడలో అరబెట్టాలి. ఎండబెట్టేటప్పుడు వేరే రకాల కాయలు కలవకుండా చూసుకోవాలి. విత్తనం కోసం ముదిరిన కాయలను నిల్వ చేసుకోవాలి.

**గాలి వెలుతురు బాగా ఉండాలి.**

కాయలను నిల్వ చేయడానికి శుభ్రమైన లోపల పాలిథీన్ లైనింగ్ ఉన్న గోనెసంచులను వాడాలి. కాయలను నింపిన సంచులను గాలి వెలుతురు బాగా ఉన్న గదిలో ఉంచాలి. బస్తాలను నేరుగా నేలపై పెట్టుకుండా ఒక అడుగు ఎత్తు చెక్క బల్లను పరిచి వాటి మీద మూటలను ఒకదానిపై ఒకటి పది బస్తాలు చొప్పున ఒక వరుసలో ఉంచాలి. కాయలు ఎక్కువ కాలం మొలకెత్తే శక్తిని కోల్పోకుండా ఉండాలంటే నిల్వ చేసే ఉష్ణోగ్రత తక్కువ ఉండాలి కాయలను నెలకొకసారి పరిశీలించి పురుగు ఉధృతిని బట్టి క్రిమిసంహారక మందులను కొట్టాలి.

## వానాకాలంలో పశువుల్లో

# తర్వగా వచ్చే వ్యాధులు.!



పశువులకు సోకే వ్యాధుల్లో గొంతు వాపు ప్రమాదకరమైనది. ఈవ్యాధిని గురక వ్యాధి అని కూడా పిలుస్తారు. వర్షాకాలంలో పశువులకు సూక్ష్మజీవుల వలన సంక్రమిస్తుంది. ఇది పశువుల్లో తొలకరి వర్షాలు పడినప్పుడు కలుషితమైన నీరు మేత ద్వారా రోగనిరోధక శక్తి తగ్గి వ్యాధులు వ్యాధి బారిన పడతాయి. వర్షాకాలంలో వ్యాధి ఎక్కువగా దున్నలు గేదెలలో వస్తోంది. నీరసంగా ఉన్న పశువులకు వ్యాధి త్వరగా సోకుతోంది. పల్లపు ప్రాంతాలలో వర్షపు నీరు నిలిచే ప్రాంతాలలో ఈవ్యాధి ఎక్కువగా వస్తుంది. ఇది అంటువ్యాధి ఇతర పశువులకు సోకుతుంది. ఈవ్యాధి పాడిపశులకు సోకితే రైతు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఈవ్యాధి పాశ్చరెల్లా ముల్లోసిడా అనే సూక్షజీవి వల్లన వస్తుంది. ఈ సూక్ష్మజీవి ప్రధానంగా ఉష్ణ దేశాల్లో వ్యాపించి ఉంటుంది.

**పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా వ్యాధి**

రాష్ట్రంలో ఈసూక్ష్మజీ వ్యాప్తి చెందినందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున తగు జాగ్రత్తగా వ్యవహరించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రాంతాలలో పాడి గేదెలు ఆవులు వ్యాధి బారిపడినట్లు చెప్తున్నారు. ఎనిమిది నెలల నుంచి రెండేళ్లలోపు ఉన్న పశువులకు వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గొంతు వాపు వ్యాధి బారిన పశువులను మిగతా పశువులతో కలిపి ఉంచితే వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఒకే పాకలో ఉంచకుండా వాటిని వేరు చేయాలి. వ్యాధి సోకిన పశువు తిన్న గడ్డిని ఆర్యోగ్యకరమైన పశువు తిన్నడం వల్లన ఈవ్యాధి సోకే ఆవకాశం ఉంటుంది. వ్యాధి సోకిన పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఒక ప్రాంతం నుంచి వేరొక ప్రాంతానికి పశువులను రవాణా చేసినప్పుడు వ్యాధి సోకుతుంది.

**భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!**

**ప్రతి ఏటా టీకాలు వేయించాలి..**

వ్యాధికారక సూక్ష్మజీవులు పశువుల శరీరంలోనికి ప్రవేశించిన రెండు నుంచి ఐదు రోజుల్లోపు వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. జర్వం తీవ్రత 14 డిగ్రీల వరకు ఉంటుంది. చర్మం వదులుగా ఉన్న చోట ద్రవం చేరి గొంతు బాగా ఉబ్బి ఉంటుంది. చేతితో గట్టిగా ఒత్తితే గుంట మాదిరిగా ఏర్పడుతోంది. కళ్ళ నుంచి నీరు ముక్కు నుంచి ద్రవం కారుతోంది. పశువులకు శ్వాస తీసుకోవడం కష్టం అవుతుంది. ముక్కు నుంచి రసపూరితమైన ద్రవాలు కారుతూ ఉంటాయి. ఊపిరితిత్తులు శ్వాస వాహికలో పుండ్లు ఏర్పడి చీము చేరుతోంది. విపరీతంగా దగ్గు వస్తోంది. పశువు ఆయాస పడుతూ శ్వాస పిలుస్తోంది. శ్వాస మరీ కష్టమై నాలుక బయటకు తీస్తోంది. ఒక్కోసారి వ్యాధి సోకిన పశువు లక్షణాలు 24 గంటల్లోపు మృత్యువాత పడే అవకాశం ఉంటుంది. ప్రయోగశాలలో రక్త పరీక్ష చేయించి బైపోలర్ గ్రామ్ నెగిటివ్ బ్యాక్టీరియాని గుర్తించడం వలన వ్యాధిని నిర్ధారిస్తారు. పశువు చనిపోయిన తర్వాత శవపరీక్ష చేసి కూడా వ్యాధిని నిర్ధారించవచ్చు. వర్షాకాలం ముందు జూన్, జూలైలో పశుసంవర్ధక శాఖ ప్రభుత్వం వారు ఉచితంగా అందించే వ్యాధినిరోధక టీకాలు వేయించాలి. ఆతర్వాత ప్రతి ఏటా వ్యాధి నివారణ కోసం టీకాలు వేస్తూ ఉండాలి.

# ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యం కూడా.!



ఏ పంట వేసిన కేవలం జీవనోపాధి కోసం మాత్రమే, ఏ ఆహారం తీసుకున్నా ఆరోగ్యం కోసం మాత్రమే. ఆరోగ్యమే ఆనందం. ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యానికి పునాది మాత్రం రసాయన రహిత సేంద్రియ పంటలే. హరిత విప్లవం నుంచి నేటి వరకు ప్రపంచాన్ని పట్టి పీడించే రసాయన పద్ధతులపై క్రమంగా విముఖత పెరుగుతుంది. ప్రపంచమంతా నేడు సేంద్రియ జపం చేస్తోంది. సకల అనర్థాలకు మూలమైన రసాయన ఎరువులు, పురుగుమందులకు దూరంగా ఉంటూ ప్రకృతి పర్యావరణ విధానాలకు ఆదరణ చూపుతున్నారు. రసాయనక సాగులో ఉన్న లోపాలను గుర్తించి ప్రకృతి బాట పట్టిన రైతులు ఎందరెందరో. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఆరోగ్య సంక్షోభం, అనార్యోగం. కాలుష్యం అనేది నాణ్యమైన ఆహార ఉత్పత్తుల కొరత వంటి అంశాలు ఎంతో మందిని ప్రకృతి వ్యవసాయం వైపు నడిపిస్తున్నాయి.

**ఆరోగ్యమే మహాభాగ్యం**

జనాభా వేగంగా పెరుగుతుంది. జనాభా ఆహార అవసరాలు తీర్చేందుకు పెద్ద ఎత్తున ఆహార పంటల సాగు చేస్తున్నారు. అయినా ఒక్కసారి వరదలు, కరువు, చీడపీడల వల్ల పంట నష్టం తప్పడం లేదు. ఇలాంటి సమయంలో కూరగాయలు, ధాన్యం ధరలు పెరిగిపోయి జనం గగ్గోలు పెడుతున్నారు. అనారోగ్యాలకి కారణమయ్యే మందుల పంటలు వద్దనుకునే వారికి పరిష్కారం మిద్దె తోట. ఇది ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యానికి వరం కూడా. ఒకప్పుడు చిరు దివ్వెగా మొదలైన మిద్దెతోట నేడు కాంతి పుంజమై ప్రకాశిస్తోంది. నగరవాసులు అంతా ఒకర్ని చూసి మరొకరు స్ఫూర్తి పొంది మిద్దె తోటలను విస్తరింప చేస్తున్నారు.తోట పని మాకు చేత కాదు, మావల్ల కాదన్న వారు కూడా మేము సైతం అంటూ ముందుకు వస్తున్నారు. నేడు ప్రతి నగరంలో డాబా సేద్య దారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. సొంతింటి పంటకు మించిన మాధుర్య వంట లేదంటే పంటలు పండిస్తున్నారు. ఇంటికి కావాల్సిన పండ్లు కూడా పండిస్తూ ఇంటి పంట రుచులు ఆస్వాదిస్తున్నారు. ఒకప్పుడు గ్రామాల్లో వేసే మిద్దె తోటలు ఇప్పుడు పట్టణాలకు కూడా పాకాయి. ఉన్న కొద్దిపాటి స్థలంలోనే ఆకుకూరలు, పండ్లతోటలు వేస్తూ లాభాలు పొందడమే కాకుండా ఆరోగ్యాన్ని పొందుతున్నారు.

**డాబాలపై సేంద్రియ సాగు**

కూరగాయలు కొనడానికి అయ్యే ఖర్చులు తగ్గించుకోవడం, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెరటి తోటల పెంపకమే మార్గం. పట్టణ ప్రాంతాలలో పోషక పదార్థాల నిచ్చే కూరగాయలను పెంచి అందరికి ఆదర్శం అవుతున్నారు. పెరుగుతున్న జనాభాను, పోషకాహార లోపాన్ని, కూరగాయల ధరలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన తాజా కూరగాయల్ని, ఆకుకూరల్ని, పండ్లను అందుబాటులోకి తెచ్చేందుకు ఇంటి దివ్యవరం. పెరటి తోటల పెంపకం%ా% డాబా పైన సేంద్రీయ పద్ధతిలో కూరగాయలను పండించుకొని తాజా ఆహారాన్ని కొంతవరకు పొందవచ్చు.

గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లోని డాబాలపై సేంద్రియ సాగు ద్వారా టి అవసరాలకు సరిపడే కూరగాయలు పండించుకోవచ్చు. అంతే కాదు ఖాళీ స్థలం ఎక్కువగా ఉంటే లక్షల్లో ఆర్జించవచ్చు. టెర్రస్ గార్డెన్ గురించి చాలా మందికి తెలుసు. కానీ భవనాలపై చిన్న చిన్నగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇంటిల్లిపాదికీ కావాల్సిన కూరగాయలు పండ్లు పండించుకోవచ్చు. ఎలాంటి పురుగు మందులు, రసాయనాలతో పనిలేకుండా సేంద్రియ పద్ధతిలో ఆరోగ్యకరమైన ఉత్పత్తులను తీయవచ్చు. కేవలం వ్యవసాయ పొలాల్లోనే కాదు, ఖాళీ జాగాలో, ఇంటి పైకప్పు పైన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు సాగు ద్వారా ధరలను కూడా నియంత్రించవచ్చని వ్యవసాయ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఇంటి పైకప్పుపై కనీసం వంద చదరపు అడుగుల స్థలంలో కూడా ఏటా 300 కిలోల కూరగాయల దిగుబడి తీయవచ్చని పరిశోధనల ద్వారా తేలింది.

**వ్యవసాయ భూములపై ఒత్తిడి తగ్గించాలి**

పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలను తీర్చేందుకు సాగు భూములపై ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో భూములు సారాన్ని కోల్పోతున్నాయి. మరోవైపు పట్టణాలు వేగంగా విస్తరించడంతో సాగు భూమి తగ్గిపోతుంది. వీటికి తోడు ఎల్ నినో, లానినో ప్రభావంతో వరదలు, కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. వీటిని అధిగమించి ఆహార అవసరాలు తీర్చుకోవాలంటే పెరటి సేద్యం, మిద్దె సేద్యం తప్పనిసరి, పట్టణాల్లో, గ్రామాల్లో ఏ కొద్ది ఖాళీ స్థలం ఉన్న అందులో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు సాగు చేసుకోవాలి.

ఖాళీ స్థలాలు అందుబాటులో లేకుంటే ఇంటి పై కప్పులపై కూరగాయల సాగు చేపట్టవచ్చు. విశ్రాంత ఉద్యోగులు, గృహిణులే కాదు, వారాంతంలో ఉద్వయోగులు గార్డెన్ లో పని చేయడం ద్వారా ఆరోగ్యంతోపాటు, ఇంటికి కావాల్సిన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు పండించుకోవచ్చు. ఎక్కువ ఖాళీ స్థలం, ఇంటి పై కప్పు అందుబాటులో ఉంటే నెలకు కనీసం రూ.10 వేల నుంచి లక్షల్లో ఆర్జించవచ్చు.

**పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు**

పట్టణాల్లో నివసించే వారికి గ్రామాల్లో లాగా అంతగా ఖాళీ స్థలం ఉండదు. అయితే ఉన్న స్థలంలోనే పెరటి తోటల పెంపకాన్ని చేపట్టవచ్చు. దీనివల్ల ఆహ్లాదకరమైన వాతావరణం తో పాటు, రసాయనాల ప్రభావం లేని కూరగాయలను పొందవచ్చు. పరిసరాల ప్రాంతాల్లో ఉన్నటువంటి ఖాళీ స్థలాల్లో పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు చేస్తున్నారు. కూరగాయల పెంపకం పై బడి పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు పిల్లలు మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే కూరగాయలను పండించవచ్చు.

**ఏడాది పొడవునా కల్తీ లేని కూరగాయలను తినవచ్చు.**

రోజురోజుకు కూరగాయల రేట్లు పెరుగుతున్న నేపథ్యంలో పెరటి తోట సాగు విధానం అందరికీ అనుకూలంగా ఉంటుంది.. పెరటి తోటల పెంపకంలో ఎట్టి పరిస్థితిలోనూ విషపూరితమైన రసాయన మందులు వాడరాదు. పెంపకంలో చిన్న చిన్న పద్ధతులు పాటించడం ద్వారా మంచి దిగుబడి తో పాటు నాణ్యమైన కూరగాయలను పొందవచ్చు.పెరటి తోటల పెంపకం వలన ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఏడాది పొడవునా కూరగాయలు పొందవచ్చు.కల్తీ లేని కూరగాయలను ఇంట్లోనే తక్కువ ఖర్చుతో పొందవచ్చు. అధిక పోషక విలువలు కలిగిన తాజా కూరగాయలు లభిస్తాయి..కుటుంబ సభ్యులకు, చిన్న పిల్లలకు మొక్కల పై ఆరోగ్యం పైన పోషక విలువలు కలిగిన ఆహార నియమాలపై అవగాహన పెంచవచ్చు. పెరటి మొక్కల పెంపకం వలన మానసిక ఉల్లాసమే కాక, శారీరక వ్యాయామానికి కూడా ఉపయోగపడుతుంది.

**అసలు ఏం చేయాలి**

సాగుచేసే పెరటి తోటల విషయంలో చాలా శ్రద్ధ తీసుకోవాలి. ముందుగా పశువుల ఎరువు వేసి నేలను చదును చేయాలి. తర్వాత పాదులు తీసుకుని విత్తనాలను సరైన దూరంలో విత్తుకోవాలి. విత్తిన వెంటనే తేలికపాటి నీటి తడులు ఇవ్వాలి. ఐదారు రోజులకు ఒకసారి నీటి తడులు ఇవ్వాలి. వేడి వాతావరణం లేకుండా చూసుకోవాలి. ఎప్పటి కప్పుడు కలుపు సమస్య లేకుండా ఎండ, సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. తోటలకు నీటి వసతి దగ్గర ఉండే విధంగా చూసుకోవాలి. విత్తనాలు విత్తేటప్పుడు సరైన దూరం పాటించాలి.టమాటా మొక్కలు నాటిన వెంటనే కర్రలతో లేదా స్టేకింగ్‌తో ఊతం ఏర్పాటు చేయాలి. జాతి కూరగాయలైన కాకర, బీర, సొర వంటి వాటికి పందిర్లు పాకించాలి. ఇంటి పైకప్పుపై నేరుగా మట్టి పోసి సాగు చేయడం సాధ్యం కాదు. అందుకే కుండీలు ఏర్పాటు చేసుకోవాలి. లేదా పాలిథిన్ షీట్ కవర్ వేసుకుని చిన్ని చిన్న గదులు తయారు చేసుకోవాలి. వర్షపు నీరు, మొక్కలకు పోసిన నీడి తడి ఇంటి పైకప్పుకు చేరకుండా జాగ్రత్తలు పాటించాలి. ఇంకా కొంచెం పెట్టుబడి పెట్టగలిగితే షేడ్ నెట్, పాలీహౌస్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇలాంటి ఏర్పాట్లు చేసుకుంటే ఏడాదంతా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు దిగుబడి తీయవచ్చు. మీ ఇంటి అవసరాలకే కాదు. మీ కాలనీ లోని అందరి అవసరాలు తీర్చవచ్చు. డబ్బు కూడా సంపాదించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో టెర్రస్ గార్డెన్ చేసే వారికి రాయితీపై పరికరాలు కూడా అందజేస్తున్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
ఆదివారం 17 ఆగస్టు 2025

# సైనసైటిస్‌కు స్వస్తి



**వాన చినుకులకు కొందరు మురిసిపోతారు. కానీ మరికొందరు భయపడతారు. వర్షంలో తడిస్తే ఆరోగ్య సమస్యలు ఎక్కడ వస్తాయోనని వారి బాధ. చలికి.. చల్లగాలికి.. వర్షానికి అలా వేధించే సమస్యే సైనసైటిస్. చూడడానికి చిన్న సమస్యగానే కనిపించినా ఇది ప్రమాదకరమైంది. దీనినెలా గుర్తించాలి? చికిత్స ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకొని సైనస్‌కు స్వస్తి పలుకుదాం.ఆధునిక జీవనశైలి సైనసైటిస్ సమస్యను తీవ్రతరం చేస్తున్నది. ప్రతి పదిమందిలో ఐదుగురు సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపించడం కూడా దీనికి కారణం అవుతున్నది. వాతావరణంలో మార్పులు వస్తే కొందరు ఎక్కడ తమకు సైనసైటిస్ సమస్య వస్తుందేమోనని భయపడుతున్నారని చెప్తున్నారు సౌత్ కొరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఉల్సాన్ నిపుణులు. జీవనశైలి మార్చుకుంటే ఈ సమస్యను ప్రారంభంలోనే అధిగమించవచ్చు అని చెప్తున్నారు.**



సైనసైటిస్ అంటే?: కపాలంలో గాలితో నిండిన కుహరాన్ని సైనస్ అంటారు. మ్యూకస్ మెంబ్రేన్ అనే మెత్తటి పొరతో సైనస్ కప్పబడి పలుచటి ద్రవపదార్థాన్ని తయారుచేస్తుంది. ఇది మనం ఊపిరి పీల్చినప్పుడు శరీరంలోకి ప్రవేశించిన గాలికి సరైన ఉష్ణోగ్రత, తేమ కల్పిస్తుంది. కపాలంలోని ఎముకల్లో గాలి ఉండడం వల్ల వాటి బరువు తగ్గించడంలో క్రియాశీలకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. మనం మాట్లాడినప్పుడు శబ్దం రావడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు ఎలాంటి పొర అడ్డులేకుండా సైనస్ నేరుగా ముక్కు రంధ్రంలోకి తెరుచుకుంటుంది. ఆ సమయంలో స్రవించిన స్రావాలు వాటి మార్గంలో అడ్డుపడటం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. దీనినే సైనసైటిస్ అంటారు.

**లక్షణాలు** : తలనొప్పి, ముక్కు దిబ్బడ, నీరు కారడం, దగ్గు, జలుబు సైనసైటిస్ లక్షణాలు. వాతావరణం మారినప్పుడల్లా వైరస్, బాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వల్ల సైనసైటిస్ వస్తుంటుంది.

ఎన్ని రకాలు? : సింపుల్‌గా చెప్పాలంటే కళ్లు, ముక్కు, పక్కభాగం ఎముకల్లో ఉండే సన్నని గాలితో నిండిన సైనస్ భాగం ఇన్ఫెక్షన్లతో వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. దీనిలో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మొయిటల్, మ్యాగ్జిలరీ, స్ఫినాయిడల్ వంటి రకాలు ఉన్నాయి. కానీ ముఖ్యంగా వీటిని మూడు రకాలుగా చెప్తారు. ఒక్కో దశలో ఒక్కో రకమైన తీవ్రతతో ఉంటుంది.

1. **అక్యూట్ సైనసైటిస్**
2. **సబ్ అక్యూట్ సైనసైటిస్**
3. **క్రానిక్ సైనసైటిస్**

అక్యూట్ సైనసైటిస్ వారం రోజులుంటుంది. సబ్ అక్యూట్ 4–8 వారాలుంటుంది. క్రానిక్‌ను దీర్ఘకాలిక సైనసైటిస్ అంటారు. ఇది 8–10 వారాలు బాధిస్తుంది. ఇండియాలో కన్నా అమెరికాలో సైనసైటిస్ సమస్యలు ఎక్కువ అని సర్వేలు చెప్తున్నాయి. 2.4 లక్షల మంది అమెరికన్లు సైనసైటిస్‌తో బాధపడుతున్నారట. వ్యాధిని తేలికగా తీసుకోవడమే వ్యాధి తీవ్రతకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ చేసినా కూడా సరైన జీవనశైలి లేకపోతే ఈ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం ఉంది.

ఎలాంటి సమస్యలు?: సైనసైటిస్ వల్ల సైనస్ భాగంలో తీవ్రమైన ఒత్తిడి, నొప్పి కలుగుతాయి. చీముతో కూడిన స్రావాలు ముక్కు నుంచి బయటకు వస్తాయి. ముక్కు దిబ్బడగా ఉంటుంది. ముక్కులో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొన్నిసార్లు సూక్ష్మజీవులు ఎక్కువగా ఉన్న నీళ్లలో ఈత కొట్టడం వల్ల అవి సైనస్‌లోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరిన్ ఎక్కువగా ఉంటే కూడా ఆ గాలి ముక్కు రంధ్రాల ద్వారా సైనస్‌లోకి చేరి మ్యూకస్ మెంబ్రేన్ వాచిపోతుంది. దంతాలలో వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా సైనస్ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలికంగా సైనసైటిస్ వ్యాధితో బాధపడే వారు కనురెప్పల వాపు, కనుగుడ్లు పక్కకు జరిగి ఉండటం, కన్ను నరం దెబ్బతిన్నపుడు చూపు కోల్పోవడం, వాసన తెలియక పోవడం, తరచూ జ్వరం రావడం, ఎదుగుదల లోపాలు వంటి సమస్యలు వస్తాయి.

ఇతర సమస్యలూ కారణమే: వేరే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి వల్ల కూడా సైనసైటిస్ సోకుతుంది. పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం, చికెన్ పాక్స్, కోరింత దగ్గు, డయాబెటీస్ సమస్యలు ఉన్నట్లయితే సైనసైటిస్ వస్తుంది. చాలా కేసుల్లో సైనసైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. తర్వాత బాక్టీరియా చేరి సైనస్ సమస్యగా మారుతుంది. ఈ హానికర సూక్ష్మజీవుల్లో స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హీమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా, స్టెఫైలోకోకస్ ఆర్‌ఈయస్ వంటి వాటివల్ల కూడా సైనసైటిస్ సమస్య వస్తుంది. మ్యూకోసల్ మెంబ్రేన్, సైనస్ ఎముకల మీద కూడా ప్రభావం వల్ల.. దంతాలకు ఉన్న అంటు సైనస్‌లకు వ్యాపించడం వల్ల సైనసైటిస్ సమస్య వస్తుంది.వ్యాధి నిర్ధారణ: ముఖం భారంగా ఉండటం, తలనొప్పి, గొంతులోకి ద్రవం కారటం, చెవిలో చీము పట్టడం, కోపం, మానసిక స్థైర్యం కోల్పోవటం, అలసట, విసుగు, పనిపై శ్రద్ధ లేకపోవటం వంటి లక్షణాలు వరుస క్రమంలో ఉంటే సైనసైటిస్‌గా గుర్తించాలి. దీనిని సీటీ స్కానింగ్, ఎక్స్‌రే ద్వారా నిర్ధారిస్తారు.

**కారణమేంటి?**

సైనస్‌లో సరైన వెంటిలేషన్ లేకపోవడం ముఖ్య కారణం. సాధారణంగా సైనస్‌లో మ్యూకస్ ద్రవాలు సీలియరీ మూమెంట్ వల్ల ఆస్టియాను చేరి అక్కడ నుంచి ముక్కు రంధ్రాల్లోకి చేరుతాయి. ఇది జరుగకుండా సైనస్‌లో తయారయ్యే పదార్థాలు నిల్వ ఉండి విధులకు ఆటంకం కలిగిస్తాయి. ముఖ్యంగా నాసికా కవచం, స్ఫుటం నిర్మాణంలో తేడాలు ఏర్పడతాయి. కొందరికి ముక్కులోని ద్రవాల చిక్కదనం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఒకసారి సైనసైటిస్ వచ్చి మ్యూకోసా దెబ్బతింటే పదే పదే వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాతావరణం తేమగా, చల్లగా ఉన్నప్పుడు వాటి ప్రభావం వల్ల సైనసైటిస్ వస్తుంది.

**చికిత్స:** అమాక్సిసిల్లిన్ లేదా ఆంపిసిల్లీన్ మందులు ఇవ్వవచ్చు. ఓరల్ డ్రిక్సోరాల్, డిమెటాప్ మందులతో కూడా తగ్గుతుంది. స్టీమ్‌ను పీల్చుకొనుట ద్వారా హీట్‌ను కలిగించుట ద్వారా ముక్కు నుంచి స్రావాలు బయటకు రప్పించి ఉపశమనం కలిగించవచ్చు. నాసల్ స్ప్రేలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. మందులకు తగ్గకపోతే మాత్రం శస్త్రచికిత్స ద్వారా సైనస్‌కు కారణమైన దుర్మాంసాన్ని తొలగించవచ్చు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

- ఎలర్జీ కలిగించే వస్తువులను దూరంగా ఉంచాలి.
- తగిన పోషకాహారం తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలి.
- శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతూ ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలి.
- శ్వాసకోశ వెలుపలి భాగాల్లో అంటు 7– 10 రోజుల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలి.
- ముక్కు నుండి వచ్చే స్రావాల రంగు మారినా లేదా చెడు వాసన వస్తున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.
- టాన్సిలైటిస్‌తో బాదపడుతున్నవారు వెంటనే ఈఎన్‌టీ నిపుణులను సంప్రదించాలి.



## వయసును మరిపించి.. దీర్ఘాయువుకు బాటలు పరిచి..!

శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, పోషకాల గనిగా పేరొందిన మష్రూమ్స్ ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. మష్రూమ్స్‌లో ఔషధ గుణాలు పుష్కలంగా లభిస్తుండటంతో ఇవి ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ఆహారంగా పేరొందాయి. వయసు మీదపడటం ద్వారా వచ్చే లక్షణాలను దీటుగా నిలువరించి వృద్ధాప్యాన్ని జాప్యం చేయడంలో మష్రూమ్స్ కీలకంగా పనిచేస్తాయని చెబుతున్నారు.ఏజింగ్‌కు అడ్డుకట్ట వేసి ఆరోగ్యానికి మేలు చేకూర్చే యాంటీఆక్సిడెంట్స్ వీటిలో లభిస్తాయి. వీటిని తరచూ తీసుకుంటే దీర్ఘాయువు చేకూరడంతో పాటు ఆరోగ్యంగా వయసు మీరే ప్రక్రియకు తోడ్పాటు అందిస్తాయి. రీషి మష్రూమ్స్ అనే వెరైటీ పుట్టగొడుగులు ఆరోగ్యం, దీర్ఘాయువును అందిస్తుంది. అందుకే వీటిని దశాబ్ధాలుగా చైనా వైద్య ప్రక్రియల్లో వినియోగిస్తున్నారు.మష్రూమ్స్‌లో దీర్ఘాయువును ప్రేరేపించే ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని, వాపు ప్రక్రియను నివారిస్తాయని 2021లో న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన వెల్లడించింది. మష్రూమ్స్ బీపీని తగ్గించడంతో పాటు మధుమేహ నియంత్రణ, కొవ్వును తగ్గించడం, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ప్రేవుల ఆరోగ్యాన్ని కాపాడటం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలకు ఉపకరిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# చిన్న పిల్లల్లో ఇమ్యూనిటీ పెరగాలంటే ఏం చేయాలి?

పెద్దలైనా, పిల్లలైనా వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే రోగ నిరోధక శక్తి మెరుగ్గా ఉండాలి. అప్పుడే ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉంటారు. అయితే, పసిపిల్లలకు ఇమ్యూన్ సెల్స్ తల్లి పాల ద్వారా వస్తాయి. అలాగే, వయసుకు తగిన వ్యాక్సిన్లు వేయిస్తుంటే, చాలా రకాల ఇన్ఫెక్షన్ల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చు. అలాగే పోషకాహారం అందించడం ద్వారా కూడా ఇమ్యూనిటీ పెరుగుతుంది. తల్లి పాలలోని కొలోస్ట్రమ్ పిల్లల్లో ఇమ్యూనిటీని పెంచుతుంది. పుట్టినప్పటి నుంచీ కనీసం ఆరు నెలలపాటు తల్లి పాలు తాగితే వాళ్ల రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటుందని ఎన్నో అధ్యయనాలు చెప్తున్నాయి.ఖనిజ లవణాలన్నిటిలోకి జింక్ పిల్లల ఇమ్యూనిటీ సిస్టమ్‌పై ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. ఇది బీన్స్, నట్స్ వంటి ప్రొటీన్ ఫుడ్స్‌లో పుష్కలం.తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరల్లోని యాంటీ ఆక్సిడెంట్స్ కణాలను పాడవకుండా కాపాడుతాయి. వ్యాధుల బారినుంచి రక్షిస్తాయి. బెర్రీస్, బ్రొకోలీ, పాలకూర, ఆవాల ఆకులు (మస్టర్డ్ లీవ్స్) మొదలైన వాటిలో యాంటీ ఆక్సిడెంట్స్ చాలా ఉంటాయి.గట్ హెల్త్ కూడా చాలా ముఖ్యం. జీర్ణ వ్యవస్థ పనితీరు బాగుంటేనే ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. శరీరంలో మంచి బ్యాక్టీరియా పెరగాలన్నా, పేగు మార్గాలు దృఢంగా ఉండాలన్నా ప్రోబయాటిక్స్ పుష్కలంగా ఉండే ఆహారం పిల్లలకు ఇవ్వాలి. రోజూ పెరుగుతోపాటు ఒక పండు కచ్చితంగా పెట్టాలి. కొంచెం పెద్ద పిల్లలైతే పెరుగులో క్యారెట్, కీరా తరుగు వేసి ఇస్తే ఇష్టంగా తింటారు. పిల్లలకు రోజూ 10 నుంచి 14 గంటల నిద్ర అవసరం. అది కూడా మధ్యలో ఎలాంటి ఆటంకం లేకుండా



ఉండాలి. రాత్రి నిద్ర పుచ్చే ముందు గోరు వెచ్చని నీళ్లతో స్నానం చేయించడం, లైట్‌గా మసాజ్ చేయడం, కొంతసేపు పుస్తకం చదివించడం వంటివి చేయాలి. సరిపడా నిద్రపోయే పిల్లలు అంత త్వరగా ఇన్ఫెక్షన్ల బారిన పడరు. యాంటీ బయాటిక్స్ త్వరగా పని చేస్తాయన్న మాట నిజమే. అయినా సరే, వాటికి దూరంగా ఉండాలి. ఎందుకంటే, అవి శరీరంలోని మంచి బ్యాక్టీరియాను పూర్తిగా తొలగిస్తాయి. దానివల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి తగ్గుతుంది.

# నైట్ షిఫ్ట్ చేస్తున్నారా? ఆరోగ్యం కోసం కచ్చితంగా పాటించాల్సిన రూల్స్ ఇవే!!

**చాలామంది ఐటీ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు రాత్రిళ్లు పని చేస్తూ ఉంటారు. ఇక నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు ఏం చేయాలి? ఏం చేయకూడదు? ఇప్పుడు తెలుసుకుందాం. నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్ర ఆపుకోవటానికి ఏది పడితే అది తినటం, తాగటం చేస్తుంటారు. కానీ అది మంచిది కాదు. అర్ధరాత్రి దాటిన తర్వాత నిద్ర వస్తుందని కాఫీలు, టీలు తాగకూడదు . దీంతో ఉదయం నిద్ర పోవడానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుంది. అంతేకాదు అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు శరీరం డీహైడ్రేట్ కాకుండా నీరు ఎక్కువగా తాగాలి . మజ్జిగ, జావా ఇలాంటివి తీసుకోవాలి. దీంతో శరీరం అలసి పోకుండా ఉంటుంది. నైట్ డ్యూటీ చేసే వాళ్ళు రాత్రివేళ మసాలాలు, కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు, కార్బోహైడ్రేడ్స్ ఎక్కువగా ఉండే ఆహారాలు తినకూడదు. ఒకవేళ రాత్రి సమయంలో తినాలి అనుకుంటే డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్స్, సలాడ్స్ వంటివి తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.**



హరిహర వీరమల్లు షూటింగ్ లో భారీ అగ్నిప్రమాదం...

ఉదయం, సాయంత్రం కాసేపైనా వ్యాయామం యోగా వంటివి చేస్తే శారీరక, మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉండదు.మద్యపానం అస్సలు మంచిది కాదు. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు మద్యం సేవిస్తే పని సరిగా చేయలేక ఒత్తిడితో ఇబ్బంది పడతారు.కాబట్టి జాగ్రత్త. ప్రతిరోజూ కాసేపు ఎండ తగిలేలా చూసుకోవాలి. శరీరానికి ఎండ తగలకుండా ఉంటే ఆరోగ్యం పాడవుతుంది. ఇక నైట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్రపోయే సమయాన్ని విభజించుకోవాలి. వాళ్ళు నిద్ర పోవాలి ఉదయం పూట నాలుగు గంటలు, మళ్లీ డ్యూటీ సమయానికి ముందు మరో రెండు మూడు గంటలు నిద్ర పోవాలి. నిద్ర పోవడానికి వీలుగా ఇంట్లో బెడ్ రూమ్ సిద్ధం చేసుకొని, కుటుంబ సభ్యులకు సహకరించవలసిందిగా ముందే చెప్పి పెట్టుకోవాలి. నిద్ర సమయంలో సెల్ ఫోన్ మ్యూట్ పెట్టుకుంటే మంచిది. రాత్రివేళ డ్యూటీ చేసే వాళ్ళు ఇంట్లో పనులు చేయడానికి కూడా నిర్దిష్టమైన సమయాన్ని కేటాయించుకోవాలి. పక్కాగా షెడ్యూల్ చేసుకోవాలి.మధుమేహం, హైబీపీ ఉన్నవారు ఆరోగ్య విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. వైద్యుల సలహా మేరకు మందులు వేసుకోవాలి. శరీరంలో ఏ చిన్న మార్పు కనిపించినా వైద్యుల్ని సంప్రదించి వైద్యుల సూచన ప్రకారం మందులు వాడాలి.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
శుక్రవారం 08 ఆగస్టు 2025

# ఉదయాన్నే లేవను.. జిమ్‌కి వెళ్లను!



హీరోయిన్లు అంతా ఎంత అందంగా ఉంటారో చెప్పాల్సిన పనిలేదు. అందుకు కారణం నిత్యం ఫిట్ నెస్ ని కాపాడు కోవడం. ఉదాయాన్నే నిద్ర లేచి రన్నింగ్..వాకింగ్ లు చేయడం. జిమ్..యోగాలు చేయడం. పర్ఫెక్ట్ డైట్ ఫాలో అవ్వడం. ఇది సెలబ్రిటీ లైఫ్ స్టైల్లో ఓ భాగం. సెలబ్రిటీలు అంటే ఇలాగే ఉండాలి అని ఓ రూల్ కూడా రాసి పెట్టుకున్నారు. అందుకే 50 ఏళ్లు వచ్చినా అంత బ్యూటీగా కనిపిస్తుంటారు అన్నది వాస్తవంమరి ఉదయం లేవకుండా..జిమ్ కి వెళ్లకుండా అందంగా ఉండే హీరోయిన్లు ఎవరైనా ఉన్నారంటే? ముందుగా ఈ భామ పేరుచెప్పాల్సి ఉంటుందేమో. ఆమె ఎవరో కాదు ప్రియాంక మోహన్. ఈ బ్యూటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అందమే అసూయ పడేంత అందం ఆమె సొంతం. పాలనురుగుల సౌందర్యం. ఆ కళ్లు.. ముక్కు... కను బొమ్మలు ఇలా ఒకటేంటి? ప్రియాంక అందానికి ఫిదా కాని కుర్రాళ్లంటూ ఉండరు. మరి ఇదంతా ఎలా సాధ్యమంటే చెప్పడం కష్టం.ఎందుకంటే ఆ సీక్రెట్ మాత్రం చెప్పలేదు. అందరిలా తాను జిమ్ కి వెళ్లనని...పని ఉంటే తప్ప ఉదయాన్నే నిద్రలేచే టైప్ కాదు అని తెలిపింది. దీంతో ఇదేదో బాగుందే ? అంటూ అందరూ ఆమెను గనుక ఫాలో అయ్యేరు. బొక్కబోర్లా పడతారు. హీరోయిన్ కాబట్టి ఆమె తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసేసుకుంటుంది.

ఉదయాన్నే లేవలనే కండీషన్ పెట్టుకోకుండా బ్యూటీకి సంబంధించి ఇతర వేళల్లో సమయాన్ని కేటాయిస్తుంది. కుర్రాళ్లకే ఇలా చమత్కారాలు విసురుతుంది. ఇక టాలీవుడ్ లో ఈ బ్యూటీ జర్నీ గురించి తెలిసిందే.

నాని గ్యాంగ్ లీడర్ సినిమాతో అమ్మడు తెలుగు తెరకు పరిచయమైన సంగతి తెలిసిందే. అటుపై శ్రీకరం అనే సినిమాలో నటించింది. ఈ రెండు సినిమాలు కూడా పెద్దగా ఆడలేదు. దీంతో ప్రియాంక కొన్నాళ్లు తమిళ్ సినిమాలే చేసింది. ప్రస్తుతం నానితోనే మళ్లీ %-%సరిపోదా శనివారం%-% అనే సినిమా చేస్తోంది. తమిళ్ లో బ్రదర్ అనే సినిమా చేస్తోంది.

# శ్రద్ధ హాట్ షో.. హీట్ పెరిగిపోతుందోచ్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్.. ఎంత ఫేమస్ ఓ చెప్పనక్కరలేదు. ఆమె తన గ్లామర్ షోతో కుర్రాకారు మతిపోగొడుతూ.. అందాలను ఆరబోస్తూ ఉంటుంది. ఇక తాజా శ్రద్ద తన ఎద అందాలతో మెస్మరైజ్ చేస్తోంది. శ్రద్ధా పోస్ట్ చేసిన లేటెస్ట్ పిక్స్ కు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. తెలుగులో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన జోడీగా నటించిన చిత్రం సాహో. ఈ ప్రభాస్ కు జోడీగా శ్రద్ధా నటించి మంచి మార్కులే కొట్టేసింది. సుజిత్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా కలెక్షన్ల పరంగా బాగానే అనిపించినా.. ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేక పోయింది. ఇక ఈ హీరోయిన్ తన గ్లామర్ షోలో తగ్గేదే లేదంటోంది. సోషల్ మీడియాను షేక్ చేసేలా గ్లామర్ పిక్స్ షేర్ చేస్తూ.. కుర్రాకారు గుండెల్లో మంట పుట్టిస్తోంది.

ఇక తన పిక్స్ తో తన పాపులారిటీని మరింత పెంచేస్తోంది.ఎప్పుడూ నెట్టింట యాక్టివ్ గా ఉండే ఈ భామ... తన వ్యక్తిగత విషయాలను షేర్ చేసకుంటూ తన అభిమానులను పలకరిస్తూ ఉంటుంది. అలాగే లేటెస్ట్ అవుట్ ఫిట్ లో అదిరిపోయే ఫొటోషూట్లు చేస్తూ.. ఫాలోవర్స్ ను పెంచుకునే పనిలో పడింది. ఇక శ్రద్ధా దాస్ తెలుగు ఆడియెన్స్ కు కూడా చాలా దగ్గరైందనే చెప్పాలి. ప్రభాస్ సరసన ఈ బ్యూటీ నటించి.. వీళ్ల కెమిస్ట్రీకి తెలుగు ఆడియెన్స్ అయితే ఫిదా అయ్యారనే చెప్పాలి. ఇక అంతకు ఆషిక్ 2 సినిమాలో నటించి సౌత్ ఆడియెన్స్ కు మరింత దగ్గరైంది. తెలుగులో చేసింది ఒక్కసినిమా అయిన శ్రద్ధా కపూర్ కు సౌత్ లో మంచి క్రేజ్ ఏర్పడింది. మరోవైపు బాలీవుడ్ లోనూ వరుస చిత్రాల్లో నటించి నార్త్ ఆడియెన్స్ ను అలరిస్తూనే ఉంది.తాజాగా శ్రద్ధా పోస్ట్ చేసిన పిక్స్ లో శ్రద్ధా అందాలు ఆకట్టుకుంటున్నాయి. పింక్ డ్రెస్ లో శ్రద్ధా గ్లామరస్ గా ఉంది. ఎద అందాలు చూపిస్తూ టెంప్ట్ చేస్తోందీ ఈ భామ. శ్రద్ధా గ్లామర్ కు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. లైక్ లు కామెంట్లతో పొగుడుతూ ఆకాశానికి ఎత్తుతున్నారు. ఇక దీనికి ఇట్స్ మండే..లెట్స్ స్లై టుడే అంటూ క్యాప్షన్ ఇచ్చింది.

# క్లోజప్ సెల్ఫీతో ఎద అందాలు చూపుతున్న క్యూటీ



లవ్ ఫెయిల్యూర్ సినిమాతో అప్పట్లో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ ఐశ్వర్య మీనన్. అప్పట్లో ఈ అమ్మడిని తెలుగు ప్రేక్షకులు పెద్దగా పట్టించుకోలేదు. ఆ తర్వాత తెలుగు లో ఈమెకు ఆఫర్లు రాలేదు. కానీ అప్పటి నుండి కూడా తమిళం.. కన్నడ మరియు మలయాళంలో సినిమాలు చేస్తూ కెరీర్ ను స్ట్రాంగ్ గా చేసుకుంది.

దాదాపు పదేళ్ల తర్వాత తెలుగు లో ఈ అమ్మడు రీ ఎంట్రీకి సిద్ధం అయ్యింది. యంగ్ హీరో నిఖిల్ నటిస్తున్న స్పై సినిమా లో ఈ అమ్మడు నటిస్తున్న విషయం తెల్సిందే.

ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా ఒక వైపు ఫుల్ బిజీగా ఉన్నా కూడా మరో వైపు ఇలా అందాల ఆరబోత విషయంలో రాజీ లేకుండా ఉంటుంది.

గతంలో స్కిన్ షో విషయంలో కాస్త మొహమాట పడ్డట్లుగా అనిపించినా కూడా ఇప్పుడు ఆ మొహమాటం ను పక్కకు పెట్టినట్లుగా వ్యవహరిస్తుంది.

హీరోయిన్ గా ఐశ్వర్య మీనన్ కి కమర్షియల్ సక్సెస్ లు.. ఆఫర్లు రావాలి అంటే కచ్చితంగా స్కిన్ షో చేయాల్సి ఉంది. అందుకే ఇలాంటి ఫొటోలను షేర్ చేస్తూ వస్తోంది.

తాజాగా ఇలా క్లోజప్ సెల్ఫీ తో అందాలను చూపిస్తూ యూత్ ఆడియన్స్ కు కన్నుల విందు చేస్తోంది. ఇంతకు ముందు థైస్ ను ఎక్స్ పోజ్ చేసి అలరించిన ఈ అమ్మడు ఈసారి ఎద సౌందర్యం ని చూపించి కన్నుల విందు చేసింది. ఈ అమ్మడి అందాల జోరు చూస్తూ ఉంటే తెలుగు లో స్పై తర్వాత చాలా బిజీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# బాత్‌టబ్‌లో చిత్రాంగద హొయలు

బాలీవుడ్ లో రెండు దశాబ్దాల కెరీర్ కి చేరువలో ఉంది చిత్రాంగదా సింగ్. కథానాయికగా చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్స్ లో నటించిన చిత్రాంగద.. 2023లో సూర్మ అనే సినిమాతో నిర్మాతగా కూడా మారారు. చిత్రాంగదకు సోషల్ మీడియాల్లోను అసాధారణ ఫాలోయింగ్ ఉంది. దానికి కారణం ఏమిటో ఇదిగో ఇక్కడ ఉంది. చిత్రాంగద నటిగా ఐటమ్ క్వీన్ గా సుపరిచితురాలు. సోషల్ మీడియాల్లోను జరంత స్పీడ్ గానే ఉంది. నిరంతరం వేడెక్కించే హాట్ ఫోటోషూట్లను షేర్ చేస్తూ ఇన్ స్టాలో భారీ ఫాలోయింగ్ సంపాదించుకుంది. తాజాగా మరోసారి రెడ్ హాట్ లుక్ లో దర్శనమిచ్చింది. బాత్ టబ్‌లో రెడ్ హాట్ డ్రెస్ లో కనిపించిన చిత్రాంగద స్టన్నింగ్ ఫోజ్‌లు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. తాజా ఫోటోషూట్ తో మరోసారి చిత్రాంగద ఏం చేస్తోంది? అంటూ అభిమానులు ఆరాలు తీస్తున్నారు. నిజానికి చిత్రాంగద సింగ్ 19 ఏళ్ల కెరీర్ లో ఎన్నో విలక్షణ పాత్రలతో ఆకట్టుకుంది. కెరీర్ బండి నెమ్మదిగా సాగినా కానీ, కొన్ని చెప్పుకోదగ్గ విజయాలను ఖాతాలో వేసుకుంది. రెండు దశాబ్దాలకు చేరువైన ప్రయాణంలో.. అసలు తన ఆది అంతం గురించి ప్రశ్నిస్తే....ఇలా చెప్పింది. "నేను మోడలింగ్ చేసాను.. కొన్ని మ్యూజిక్ వీడియోలలో కనిపించాను. ఆపై నేను సంతోషంగా వివాహం చేసుకున్నాను. నేను బాలీవుడ్‌లోకి రావాలని అస్సలు ప్రయత్నించలేదు. నా బాలీవుడ్ అరంగేట్రానికి గుర్తుగా హజారోన్ ఖ్వాహిషేన్ ఐసీ నా విధిలో రాసి ఉందని నేను భావిస్తున్నాను. దర్శకుడు సుధీర్ మిశ్రా ఈ చిత్రంలో తన గీత (పాత్ర)గా మోడల్‌ను కోరుకోవడం లేదని తెలిసింది. ఆ పాత్ర ఆడిషన్స్ కోసం నరకయాతన పడ్డాడు. అతడు ఆ పాత్ర కోసం చాలా మంది (నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా) నటులను ఆడిషన్ చేసాడు. గుల్జార్ సాబ్ దర్శకత్వం వహించిన మ్యూజిక్ వీడియోలో నేను పనిచేసినందున సుధీర్ నన్ను కలవమని ప్రొడక్షన్‌లో ఒకరు సూచించారు. ఆ సమయంలో నేను నా (మాజీ) భర్త (గోల్ఫర్, జ్యోతి రంధవా) టోర్నమెంట్ కోసం కొరియాకు వెళ్లాల్సి ఉంది. అయితే నాకు ఈ కాల్ వచ్చాక నేను వెనక్కి తగ్గాను. ఆడిషన్స్ తర్వాత మోడల్ ఈ పాత్రలో నటించడం ఇష్టం లేదని దర్శకుడు అన్నారు. ఆడిషన్స్‌లో సుధీర్‌కి సహాయం చేస్తున్న స్వానంద్ (కిర్కిరే) ఆ ఆడిషన్‌లో నా డైలాగ్స్ ను ఎలా చెప్పాలనే దానిపై నాకు శిక్షణ ఇచ్చాడు. కే కే మీనన్ లాంటి స్టార్ సరసన నటించాల్సి ఉన్నందున అనుభవజ్ఞురాలైన కథానాయికను నటింపజేయాలనుకున్నాడు. అయితే చివరికి సుధీర్ నాలో కొంత స్పార్క్ చూసి నాతో కలిసి పనిచేయడానికి అంగీకరించాడు అని తెలిపారు. బాలీవుడ్ లోకి ప్రవేశించడానికి చాలా మంది చాలా కష్టపడ్డారని, కానీ బాలీవుడ్‌లో (స్మైల్స్) అడుగుపెట్టడానికి నేను పెద్దగా కఠినమైన సమయాన్ని ఎదుర్కోలేదని అన్నారు. చిత్రాంగద సింగ్ చివరిసారిగా నటించిన %-%బాబ్ బిస్వాస్‌లో తన పాత్రకు గుర్తింపు లభించింది. గ్యాస్‌లైట్ అనే చిత్రంలోను చిత్రాంగద నటించింది.